ప్రజాశక్తి

బుధవారం 9 ఏప్రిల్ 2025 | 8 పేజీలు

గుంటూరు | పల్నాడు

మిర్చి ధర మళ్లీ నేలచూపు

తగ్గిన ధరలు - యార్డుకు భారీగా సరుకు - అకాల వర్షాలతో అదనపు అవస్థలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

స్వల్పంగా పెరిగిన మిర్చి ధరలు మళ్లీ నేల చూపులు చూస్తున్నాయి. మరోవైపు మంగళవారం మిర్చి యార్డుకు భారీగా సరుకు వచ్చింది. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల నుంచి 1,44,443 మిర్చి టిక్కీలు రాగా పాత నిల్వలతో కలిపి 1,41,802 టిక్కీలు అమ్ముడుపోయాయి. యార్డులో ఇంకా 66,917 టిక్కీలు నిల్వ ఉన్నాయి. మేలు రకం తేజ, బాడిగ, ఆర్మూరు రకాల ధరలు మరింత తగ్గాయి. గత వారం కనీస ధర క్వింటాళ్ రూ.11 వేలు, గరిష్ట ధర రూ.14 నుంచి రూ.15 వేల వరకు పలికాయి. అయితే మంగళవారం తిరిగి ధరలు తగ్గాయి. తేజ రకం క్వింటాళ్ కనిష్టంగా రూ.10,200, గరిష్టంగా రూ.13,500 మాత్రమే పలకడం గమనార్హం. బాడిగ 355 రకం కనిష్ట ధర రూ.10 వేలు, గరిష్ట ధర రూ.13,200 మాత్రమే వచ్చింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత డిమాండ్ కలిగిన ఆర్మూర్ రకం మిర్చికి గరిష్ట ధర రూ.11 వేలు మాత్రమే వచ్చింది. సాధారణ రకాల ధరలు కూడా భారీగా తగ్గాయి. 334 రకం కనిష్టంగా రూ.9,500, గరిష్టంగా రూ.13 వేలు ధర లభించింది. మిగతా అన్ని రకాలు కూడా కనిష్టంగా రూ.10 వేలు, గరిష్టంగా రూ.13,300 వరకు లభించాయి. 4884 రకం గరిష్ట ధర రూ.11,800 వచ్చింది.

ధరలు తగ్గడంతో రైతులు నిరాశకు గురవుతున్నారు. గతేడాది క్వింటాళ్ రూ.20 వేలు పలికిన దేవనారు డీలక్స్ రకం ఈ ఏడాది రూ.13 వేలు మించడం లేదు. మంగళవారం కనిష్ట ధర రూ.10,300, గరిష్ట ధర రూ.12,600 మాత్రమే ధర వచ్చింది. గత రెండు నెలలుగా యార్డుకు నిత్యం లక్ష నుంచి లక్షన్నర వరకు టిక్కీలు వస్తుండగా వచ్చిన సరుకు వచ్చినట్లుగా కొనుగోలు చేస్తున్న వ్యాపారులు ఎగుమతి అవకాశాలు లేవని ధర తగ్గిస్తున్నారు. లేదంటే మిర్చికి నాణ్యత లేదనే సాకు చూపుతున్నారు.

గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతుల పరిస్థితిని కేంద్రానికి విన్నవించగా కేంద్ర ప్రభుత్వం కనీస ధరను రూ.11,781 గా నిర్ణయించింది. క్వింటాళ్ మిర్చి ధర రూ.11,781 కన్నా తగ్గితే కేంద్రం సాయం చేస్తుందని రెండు నెలల క్రితం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. మార్కెట్ ఇంటర్ వెన్షన్ ద్వారా రైతులకు సాయంపై ఇంత వరకు ఉత్తర్వులేమీ రాలేదు. ఈ ధర కంటే తక్కువగా కొనుగోలు చేస్తే మిగతా సొమ్మును ప్రభుత్వం రైతులకు ఇస్తుందని ప్రకటించారు. కానీ ఇంత వరకు ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు విడుదల కాకపోవడం వల్ల కాలమే సమస్యకు పరిష్కారం చూపుతుందన్న ధోరణిలో ప్రభుత్వ వర్గాలు వేచిచూస్తున్నట్టు రైతులు భావిస్తున్నారు. అయితే రైతులు ఆశించిన ధర కంటే తక్కువ ధరను ప్రభుత్వం నిర్ధారించడం వల్ల వ్యాపారులు ధరలు పెంచడానికి ఆసక్తి కనబడటం లేదు. దీంతో సుదూర ప్రాంతాల నుంచి గుంటూరు వచ్చిన మిర్చి రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రవాణా ఛార్జీల భారంతో పాటు మంచి ధరల కోసం రెండు మూడు రోజులు వేచి ఉండాల్సి వస్తోందని, ధరలు రాకపోవడంతో ఆయన కాడికి అమ్ముకుంటున్నామని రైతులు తెలిపారు. మరోవైపు ఇటీవల అకాల వర్షాలు, ఈదురు గాలులతో యార్డులో మిర్చి తడిసిపోతుండటంతో రైతులు తమ పంటను కాపాడుకునేందుకు ప్రతిరోజూ ఉరుకులు పరుగులు పెట్టాల్సి వస్తోంది.

మంగళగిరి మండలం ఆత్మకూరులో నిరసన

5లో

గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

ఆప్కాస్‌ను రద్దు చేస్తే సహించేది లేదు

దశల వారీగా ఆందోళనలకు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ జెఎసి పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న లక్ష్మణరావు

ఆప్కాస్ రద్దు చేయాలని రాష్ట్ర మంత్రి వర్గం ఇటీవల చేసిన ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని జెఎసి ఆఫ్ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ టీచర్స్ అండ్ వర్కర్స్ గుంటూరు జిల్లా ఛైర్మన్ బి.లక్ష్మణరావు డిమాండ్ చేశారు. ఆప్కాస్ రద్దు యోచన విరమించుకోవాలనే డిమాండ్‌తో ఈనెల 27న జిల్లా సదస్సు, మే 5న కలెక్టరేట్ వద్ద ధర్నా, మే 20 తర్వాత సార్వత్రిక సమ్మెకు ఉద్యోగులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జెఎసి ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాల యంలో మంగళవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడారు. ప్రభుత్వం ఏదైనా ఒక విధానాన్ని ప్రకటించే ముందు ఇప్పుడున్న వ్యవస్థ కంటే మెరుగైనదై ఉండాలేగాని ఆప్కాస్ రద్దు యోచన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మరింత నష్టం చేకూర్చే విధంగా ఉందని అన్నారు. గతంలో థర్డ్‌పార్టీ వ్యవస్థ అన్ని రకాలుగా నష్టపోయారని తెలిపారు. 7 శాతం కమిషన్‌తో ఉద్యోగులు, కార్మికుల నుండి తీసుకునే వారని, అయినా సకాలంలో జీతాలు, పిడిఎఫ్, ఇఎస్ఐ చెల్లించేవారు కాదన్నారు. ఆప్కాస్ ద్వారా ప్రభుత్వమే 1 శాతం కమిషన్‌తో గతం కంటే మెరుగైన సేవలు అందిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ఆప్కాస్ రద్దు చేసి, పాత విధానాన్ని తీసుకురావాలని చూడటం అన్యాయం అన్నారు. ప్రభుత్వం ఆప్కాస్ రద్దు చేయాలనుకుంటే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు అందరికీ మినిమం టైమ్ స్కేల్ అమలు చేసి, క్రమబద్ధీకరించటమే సరైన మార్గమని చెప్పారు. తక్కువ జీతాలతో పనిచేస్తున్న వారిని మరింత ఇబ్బంది పెట్టే చర్యలు మానుకోవాలని కోరారు. సమావేశానికి జెఎసి సెక్రెటరీ జనరల్ బి.ముత్యాలరావు అధ్యక్షత వహించగా, వివిధ విభాగాల నాయకులు శ్రీనివాసరావు, నాగునాయక్, సిహెచ్ గోపాలకృష్ణ, మరియదాసు, ప్రభుదాస్, శ్రీనివాసరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

చేనేత, జౌళిశాఖ కమిషనర్ రేఖారాణికి వినతిపత్రం ఇస్తున్న కార్మికులు, నాయకులు

నిధులు, బకాయిల కోసం చేనేతల ధర్నా

ప్రజాశక్తి - మంగళగిరి

చేనేత కార్మికులు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ చేనేత జౌళి శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట చేనేత కార్మికులు ధర్నా చేపట్టారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీ అయిన 200 యూనిట్ల ఉచిత కరెంటు అమలుకు మార్గదర్శకాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 30 శాతం రిబేటు సంవత్సరం మొత్తం కొనసాగించాలని, నేతన్న నేస్తం మగ్గం నేస్తున్న ప్రతి చేనేత కార్మికునికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు మూడు సెంట్లు స్థలంలో మగ్గం షెడ్డుతో కూడిన ఇల్లును నిర్మించి ఇవ్వాలని, సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మాణానికి రూ.ఆరు లక్షలు ఉచితంగా ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ రంగంలోని చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పండు స్కీమును, చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. చేనేత కార్మికులకు వెల్ఫేర్ ఫండ్ బోర్డు ఏర్పాటు చేయాలని, సహకార సంఘాల అప్పులు రద్దు చేయాలని, ధర్మవరంలో ఎన్ఫోర్స్మెంట్

▶ 2లో

మిర్చి రైతులను ముంచిన వ్యాపారి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మిర్చి రైతులను మరో వ్యాపారి మోసం చేశాడు. ఫిరంగిపురం మండలం 113 తాళ్లూరు, యర్రగుటపాడు, సత్తెనపల్లి మండలం లక్కరాజుగార్లపాడు, అబ్బూరు తదితర గ్రామాలకు చెందిన 25 మంది రైతులు నుండి లక్కరాజు గార్లపాడుకు చెందిన తిరుమలరావు మిర్చి పంటను కొనుగోలు చేశాడు. అయితే డబ్బులు ఇవ్వకుండా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నాడు. చివరి 20 రోజుల నుండి అతను ఇంటి వద్ద లేకపోవటం, ఫోన్ చేసినా స్పందించపో వడంతో బాధిత రైతులు సత్తెనపల్లి రూరల్ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. రైతులకు రావాల్సిన డబ్బు సుమారు రూ.కోటి వరకు ఉంటుంని, బాధిత రైతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిసింది.

ట్రాఫిక్ కష్టాలు తీరాలంటే ఆర్‌యుబి నిర్మించాలి

- 10న భారీ మానవ హారం
- బెటర్ శంకర్ విలాస్

ఫ్లైఓవర్ సాధన జెఏసి

8లో

కాలుష్యంపై మహిళల రాస్తారోకో

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పెయింట్ కంపెనీలు, సున్నపు పరిశ్రమల నుండి వస్తున్న కాలుష్యంతో తాము రోగాల పాలవుతున్నామని పిడుగురాళ్లలోని సంజీవరెడ్డి నగర్ వద్ద మహిళలు మంగళవారం రహదారిపై రాస్తారోకో చేపట్టారు. సంజీవరెడ్డి నగర్ చుట్టుపక్కల సుమారుగా ఐదు నుంచి ఏడు వరకు పెయింట్ కంపెనీలు, సున్నపు పరిశ్రమలు ఉన్నాయని, వాటి నుంచి వచ్చే కాలుష్యం వల్ల అనారోగ్య సమస్యలు వస్తున్నా యని చెప్పారు. వీటిపై అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని, ఎమ్మెల్యే వద్దకు వెళ్లినా కూడా పరిష్కారం దొరకలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున లారీలలో బొగ్గును మండించడం వల్ల ఊపిరితిత్తుల సమస్యలు వస్తున్నాయని, చిన్నారులు, వృద్ధులు అనేక మంది ఇప్పటికే అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. రసాయనాల వాసననూ తట్టుకోలేకపో తున్నామని వాపోయారు. ధర్నా వద్దకు పట్టణ ఎస్ఐ శివనాగరాజు వచ్చి ఆందోళనకారులతో మాట్లాడారు. పరిశ్రమల యాజమాన్యంతో మాట్లాడి కాలుష్యం నివారణకు చర్యలు తీసుకుంటామని హామీనివ్వడంతో ధర్నాను విరమించారు.

సత్తెనపల్లిలో సచివాలయం అధికారులకు వినతిపత్రం ఇస్తున్న చేనేత కార్మికులు, నాయకులు

నిధులు, బకాయిల కోసం చేనేతల ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కమిషనర్ రేఖారాణికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు డి.రామారావు, కె.వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతారామాంజనేయులు, కె.మల్లికార్జునరావు, ఎం.శివచంద్రరావు, కె.కుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్ : చేనేత సహకార సంఘాలకు చెల్లించాల్సిన రూ.156 కోట్ల బకాయిలను తక్షణం విడుదల చేయాలని చేనేత కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.వీరబ్రహ్మం డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రంగా కాలనీలోని వార్డు సచివాలయంలో వినతిపత్రం ఇచ్చారు. వీరబ్రహ్మం మాట్లాడుతూ రూ.3.22 లక్షల రాష్ట్ర బడ్జెట్లో చేనేత కార్మికులకు ఒక్క రూపాయి కూడా కేటాయించుకుపోవటం అన్యాయమన్నారు. దేశంలో వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి జీవనోపాధి కల్పిస్తున్న చేనేత పరిశ్రమను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. నేతన్న నేస్తం పథకాన్ని మగ్గం వేస్తున్న ప్రతి చేనేత కార్మికునికి ఇవ్వాలని, చేనేత సహకార సంఘాలకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో ఉన్న అప్పులను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు పి.ప్రభాకర్, జి.సుసులోవ్, బి.పానకాలరావు, యు.దుర్గ, చిన్న దిబ్బయ్య, ఏసురత్నం, బాబురాజు ,వంగర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌రెడ్డికి శుభాకంక్షలు తెలియజేస్తున్న నాయకులు

ఖజానా శాఖ డిడికి ఎపిజిఇఎ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు జిల్లా ఖజానా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎం.చంద్రశేఖర్‌రెడ్డిని మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు సంబంధించిన పలు సమస్యలను అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శివారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు విజయబాబు, లక్ష్మీనారాయణ, నగర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెదరత్తయ్య, కోశాధికారి శ్రీనివాస్, శరత్ కుమార్, వ్యవసాయ శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రవర్తి, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి సుమిత్రా దేవి తదితరులు అభినందనలు తెలిపారు.

17న ఆశా వర్కర్ల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తుళ్లూరు

ఆశా డే సందర్భంగా ఆశా వర్కర్ల విస్తతస్థాయి సమావేశం మంగళవారం తుళ్లూరులో జరిగింది. సమావేశంలో సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు మాట్లాడుతూ,ఆశా వర్కర్లు విధులు నిర్వర్తించే ప్రారంభంలో జీతాలు లేకుండా వెట్టి చాకిరీ చేశారని అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా నేడు రూ 10 వేల జీతం సాధించడం, రిటైర్మెంట్ వయసు పరిమితి పెంపుదల పోరాటాల వల్లనే సాధ్యమైందని అన్నారు.భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడం కోసం నిర్వహించే సదస్సులో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గనా లని కోరారు.

ప్రేమ వ్యవహారంలో దాడి,ప్రతిదాడులకు వృద్ధురాలు బలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పాత గుంటూరు పరిధిలో ఆనంద్‌పేట వద్ద ఈనెల 3వ తేదీన జరిగిన ఒక వృద్ధురాలి హత్య కేసులో ఇద్దరు నిందితులను బుడంపాడు బైపాస్ వద్ద అరెస్టు చేసినట్టు డిఎస్‌పి అబ్దుల్ అజీజ్ తెలిపారు. తూర్పు సబ్‌డివిజన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు ఆనంద్‌పేట 2వ లైను క్రిస్టియన్ సమాధుల రోడ్డు ప్రాంతానికి చెందిన షేక్ అర్షద్ అలియాస్ బాబు అనే వ్యక్తి అదే ప్రాంతానికి చెందిన ఒక మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని వెంటపడుతున్నాడు. ఆమె తన లవర్ అని ప్రచారం చేసుకుంటున్నాడు. బాలిక సోదరులు షేక్ ఫైరోజు, షేక్ ఫయాజ్, వారి స్నేహితులు సన్ని, ఆసీఫ్ కలిసి 3వ తేదీ ఉదయం 4.30 గంటల ప్రాంతంలో బారా ఇమాం పంజా వద్ద టి స్టాల్ వద్ద హర్షద్‌ను కొట్టి ముఖం పై బ్లేడ్‌తో కోసి గాయపర్చారు. అర్షద్ తన ఇంటికి వెళ్లగా తన తల్లిదండ్రులు అయిన షాజహాన్, హసన్ అలియాస్ బాబులకు ఈ ఘటనను వివరించి వారు మరికొంత మందిని తీసుకుని ఫైరోజ్, ఫయాజ్ తల్లిదండ్రులు అయిన వహీదా, జాఫర్‌లను వాళ్ల ఇంటికి వెళ్లి కొట్టారు. ఇది తెలిసిన సన్నీ, ఆసీఫ్‌లను తీసుకుని 3వ తేదీ ఉదయం ఆనందపేట రెండో లైనులోని అర్షద్ వాళ్ల అమ్మ హాజహాన్‌ను క్రికెట్ స్టంప్స్‌తోదాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. కొద్దిసేపటి తరువాత మళ్లీ అర్షద్ వాళ్ల అమ్మమ్మ అయిన షేక్ ఖాజాబి (70)ను కర్రలతో కొట్టి పచ్చడి బండతో మోదారు. ఇనుప రాడ్‌తో కొట్టి చంపారు. తరువాత అర్షద్ వాళ్ల నాన్న హసన్‌ను కూడా కొట్టి పారిపోయారు. మృతురాలి మనమరాలు షేక్ జాస్మిన్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. పాత గుంటూరు సిఐ సోమయ్య ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేసి నిందితులు షేక్ ఫైరోజ్, షేక్ ఫయాజ్‌ను అరెస్టు చేశారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి అబ్దుల్ అజీజ్, ముసుగుల్లో నిందితులు

రీసర్వే వివరాలు ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో భూములు రీసర్వే జరుగుతున్న గ్రామాల్లో నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం గ్రౌండ్ ట్రూథింగ్ వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పైలట్ ప్రాజెక్టు కింద భూముల రీసర్వే జరుగుతున్న మండల రీసర్వే తహసిల్దార్‌లు, గ్రామాల రెవెన్యూ అధికారులు సర్వేయర్లకు ఆన్‌లైన్‌లో గ్రౌండ్‌ట్రూథింగ్ వివరాల నమోదుపై నిర్వహించిన శిక్షణలో ఇన్‌చార్జి కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూముల రిసర్వే జరుగుతున్న 14 గ్రామాల్లో క్షేత్రస్థాయిలో భూముల రీసర్వే పూర్తి అయినందున వాటికి సంబంధించిన గ్రౌండ్ ట్రూథింగ్ వివరాలను ఆన్లైన్లో నమోదు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు. భూముల రీ సర్వేకి సంబంధించి గ్రౌండ్‌ట్రూథింగ్ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుచేసే ప్రక్రియ చాలా కీలకమైనందున తప్పులు లేకుండా భూ యజమానుల వివరాలను నమోదు చేయాలన్నారు. రీ సర్వేలో క్షేత్రస్థాయిలో నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం గుర్తించిన విధంగా భూముల స్వభావం అనుభవదారుల వివరాలను సక్రమంగా నమోదు చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూథింగ్ మాడ్యులర్ లో వివరాలు నమోదు చేసే ప్రక్రియకు సంబంధించిన శిక్షణను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ రత్నం, మాస్టర్ ట్రైనర్ పున్నారావు వివరించారు. పైలట్ ప్రాజెక్టు కింద భూముల రీసర్వే జరుగుతున్న మండల రీసర్వే తహశీల్దార్‌లు, గ్రామాల రెవిన్యూ అధికారులు సర్వేయర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్

సిపిఎం సభ్యుడు అల్లాడి దాసు మృతి

ప్రజాశక్తి - తుళ్లూరు: రాజధానిలోని అనంతవరం గ్రామంలో సిపిఎం సభ్యుడు అల్లాడిదాసు (70) అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన భార్య ఆశా వర్కర్‌గా పనిచేసి రిటైరయ్యారు. ఈయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మంగళవారం అనంతవరంలో జరిగిన దాసు అంత్యక్రియలలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, నాయకులు ఎం భాగ్యరాజు, జె.నవీన్ ప్రకాష్, శానం ఆశీర్వాదం తదితరులు నివాళులర్పించారు.

60 ఏళ్లొచ్చిన తాత్కాలిక ఉద్యోగులకు ఉద్వాసన

ప్రజాశక్తి - ఎఎన్‌యు : 60 ఏళ్ల పూర్తి చేసుకున్న పర్మినెంట్ కానీ అధ్యాపకులకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉద్వాసన పలికింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో వర్సిటీలో 21 మంది కాంట్రాక్ట్, గెస్ట్ ఫ్యాకల్టీలుగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. వీరందరినీ విభాగాల వారీగా విధులనుంచి తొలగించనున్నారు. ఆర్ట్స్ కళాశాలలో సైకాలజీ, పొలిటికల్ సైన్స్, ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్, లా, బుద్ధిజం, టూరిజం, ఎకనామిక్స్, వ్యాయామ విద్య కళాశాల, సైన్స్ కళాశాలలో జువాలజీ, బోటనీ, ఫార్మసీ కళాశాలలో మరొకరు ఉన్నట్టు తెలిసింది. అయితే ప్రొఫెషనల్ కళాశాలలో ఇంజినీరింగ్ ఫార్మసీలోని వారిని కొనసాగిస్తారా లేదా అనేది తెలియాల్సి ఉంది. కొద్ది నెలల క్రితం కొందరు విశ్రాంతి అధ్యాపకులు హానరరీ ప్రొఫెసర్, గెస్ట్ ఫ్యాకల్టీలుగా విధుల్లో చేరారు. వారి కొనసాగింపు కూడా కష్టమే అని సమాచారం. గత నెలలో ఐదుగురు నాన్ టీచింగ్ ఉద్యోగులను తొలగించిన వర్సిటీ ఇప్పుడు అధ్యాపకులను తొలగించడం గమనార్హం.

కొనసాగుతున్న క్లాప్ ఆటో డ్రైవర్ల సమ్మె

ప్రజాశక్తి మంగళగిరి

కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ క్లాప్ ఆటో డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట సమ్మె రెండవ రోజు కొనసాగింది. యూనియన్ నాయకులు మాట్లాడుతూ స్వచ్ఛ మంగళగిరి అనే ప్రాజెక్టులో వారు కూడా కలిషి చేస్తున్నారని చేస్తున్నారు. ఇప్పటికే రెండు నెలల నుండి వేతనాలు చెల్లించకపోవడం లేదు,. 16 నెలలుగా ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు అమలు చేయడం లేదని, జీవితంలో మాత్రం కట్ చేస్తున్న సౌకర్యాలు అందడం లేదని అన్నారు .సకాలంలో జీతాలు వేయకపోవడం లేదని, ఐడి కార్డులు ఇవ్వడం లేదని, ఆప్కాస్ లో చేర్చాలని, ప్రస్తుతం ఇస్తున్న వేతనం 12,500 నుండి 24,500 రూపాయలు వరకు పెంచాలని యూనియన్ నాయకులు కోరారు..ఆటోలు మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ, క్లాప్ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు డి.శివ, ఎం.రవి, యూనియన్ నాయకులు ఎం.యోహన్, బిజె శ్రీకాంత్, ఆర్.కృష్ణ పాల్గొన్నారు.

జీతాల కోసం అసెంబ్లీ, సచివాలయ కార్మికుల ప్రదర్శన

ప్రజాశక్తి - తుళ్లూరు : పెండింగ్ జీతం ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ చెల్లించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ, సచివాలయ కార్మికులు మంగళవారం మల్కాపురం సెంటర్‌లో నిరసన ప్రదర్శన చేశారు. సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు మాట్లాడుతూ ప్రతినెలా 5వ తేదీలోపు జీతాలు చెల్లించకుండా రెండో నెల చివర్లో జీతాలు ఇస్తుండడంతో డ్వాక్రా రుణాల చెల్లింపు ఇబ్బందికరంగా ఉంటోందని అన్నారు. ఐదు నెలలుగా పిఎఫ్, ఇఎస్ఐ చెల్లించలేదని చెప్పారు. కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వకుండా అదనపు పనులు చేయిస్తున్నారని, అదనపు పనికి డబ్బులు కూడా చెల్లించడం లేదని మండిపడ్డారు. రూ.21వేలు జీతం ఇవ్వాలని, కాంట్రాక్టు వ్యవస్థ రద్దుచేసి అసెంబ్లీ, సచివాలయ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

రౌడీషీటర్ల కదలికలపై నిఘా కొనసాగించండి : ఎస్పీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా కొనసాగించాలని జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ కోరారు. పెదనందిపాడు పోలీసు స్టేషన్‌ను ఎస్‌పి సతీష్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. సాధారణ తనిఖీల్లో బాగంగా పెదనందిపాడు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీస్ సిబ్బంది మహిళా పోలీసుల పనితీరు, క్షేత్ర స్థాయిలో విధి నిర్వహణలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, పాత నేరస్తులు రౌడీ షీటర్లపై నమోదైన కేసులు విచారణ స్థితి మొదలగు పలు విషయాల గురించి సమీక్ష చేశారు. రౌడీషీటర్ల కదలికలను పరిశీలించాలని, వారిపై నిఘా పెంచాలని సూచించారు. సచివాలయాల మహిళా పోలీసులతో సమావేశమయ్యారు. పెదనందిపాడులోని స్థానిక శ్రీ రామాలయం(పర్చూరు రోడ్డు) సెంటర్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటును, వాటి పనితీరును పరిశీలించారు. ప్రత్తిపాడు సిఐ శ్రీనివాసరావు, పెదనందిపాడు ఎస్సై మధు పవన్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యలపై ఎస్‌పి పరిశీలన

గుంటూరులో ట్రాఫిక్ సమస్యలపై ఎస్‌పి పరిశీలనకు శ్రీకారం చుట్టారు. లాలాపేట, గాంధీ పార్కు సెంటర్, హిమనీ సెంటర్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, పండ్ల మార్కెట్, పల్నాడు బస్టాండ్ మరియు ఎత్తురోడ్డు ప్రాంతాల వరకు సంబంధిత పోలీస్ అధికారులతో కలిపి పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యల గురించి చర్చించి, పోలీస్ శాఖ తరపున ట్రాఫిక్ సమస్యల నివారణకు మున్సిపల్, రోడ్డు రవాణా అధికారులు, రోడ్డు మరియు బిల్డింగ్ శాఖా అధికారులతో చర్చించి, తగిన ప్రణాళికలను రూపొందించి, వేగంగా పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించారు.

ఎన్‌టిఆర్ స్టేడియంలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు : నగరంలోని ఎన్‌టిఆర్ మున్సిపల్ స్టేడియంలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయాలని, వాకింగ్ ట్రాక్ మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను కమిషనర్ పి.శ్రీనివాసులు ఆదేశించారు. ఎన్‌టిఆర్ స్టేడియం, శ్యామల నగర్ మెయిన్ రోడ్డులోని స్విమ్మింగ్ పూల్‌ని మంగళవారం పరిశీలించారు. స్టేడియంలో వాకర్స్, సభ్యుల కోరిక మేరకు వాకింగ్ ట్రాక్ మరమ్మతులకు ఆదేశించామన్నారు. మెయిన్ గేటు వద్ద ఉండే సెక్యూరిటి సిబ్బంది కుక్కలను స్టేడియంలోకి రాకుండా చూడాలని చెప్పారు.

రేపు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి–చిలకలూరిపేట

స్థానిక ఆర్టీసీ డిపోలో మేనేజర్ ఛాంబర్‌లో ఈనెల 10వ తారీకు గురువారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించబడుతుందని డిపో మేనేజర్ రాంబాబు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నియోజక వర్గ పరిధిలో ఉన్న మూడు మండలాల్లోని గ్రామాలకు వెళుతున్న ఆర్టీసీ బస్సులు గురించి, ప్రజలు సలహాలు, సూచనలు చేయాలని ఆయన కోరారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు. ప్రజలు ఈ కార్యక్రమానికి సద్వినియోగం చేసుకోవాలన్నారు ఫోన్ చేయ వలసిన నెంబర్లు 9959 225427 ఫోన్ చేసి సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు.

ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది

హైదరాబాద్ నివాసి అయిన కోగంటి రాజేష్ S/o సోమశేఖర రావుకు గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం, తుళ్ళూరు గ్రామంలోని తుళ్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో CS No. 2578/2018 & Doct. No.2450/2018 నెంబర్ గల 1000 గజాల సి.ఆర్.డి.ఏ పరిధిలోని నివాస యోగ్యమైన స్థలంకు సంబంధించిన డాక్యుమెంట్ (ప్లాట్ నెంబర్ 9–95–444–2937–29–సి18)ను ఫొటోస్టాట్ తీయించేందుకు 7–4–2025న తుళ్ళూరు సి.ఆర్.డి.ఏ కార్యాలయం నుండి ఆటోలో వెళుతుండగా ఎక్కడో పోయినది. దొరికినవారు ఫోన్ నెంబర్ 7780799363కు ఫోన్ చేసి తెలియ పరచవలసిందిగా మనవి.

CHANGE OF NAME

1, **NAGUL MEERA SHAIK S/o SUBHANI SHAIK** R/o Door No. 15-13-112, Gandhi Nagar, 3rd Lane, RTC Colony, Guntur 522001

My daughter **SHAIK SADIYA** was born on 19-12-2013 at NRI General Hospital, Chinakakani, Mangalagiri, Guntur. Birth certificate my daughter's name was wrongly mentioned. IN CORRECT Child Name: **SHAIK NAHIDA ANJUM** Correct Name : **SHAIK SADIYA**.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఒకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి – మాచర్ల

మాచర్ల మండలం, రాయవరం జంక్షన్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వస్తు ఢీకోన్న సంఘటనలో ఇరువురికి గాయాలైనాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మంగళవారం జరిగిన ఈ సంఘటనలో తాళ్ళపల్లి గ్రామానికి చెందిన బేరాల నరసింహరావు, దుర్గి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన నామసాని మురళిలకు తీవ్రగాయాలైనాయి. వీరిలో మురళి పరిస్థితి విషమంగా ఉండటంతో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో ప్రధమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం నర్సరావుపేటకు తరలించారు. బిటెక్ పూర్తి చేసుకున్న మురళి తల్లి,తండ్రులకు ఒక్కడే

గాయపడిన ఇరువురు వ్యక్తులు

కుమారుడు. మల్లికార్జునరాజుకు ఒక కుమార్తె, కుమారుడు. కుమారుడి పరిస్థితి విషమంగా ఉంది మరో వ్యక్తి బేరాల నరసింహరావు దుర్గి వెళ్ళి తిరిగి తాళ్ళపల్లి వస్తుండగా జరిగిన ప్రమాదంలో స్వల్ప గాయాలైనాయి. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఒరిజినల్ లింక్ డాక్యుమెంటు పోయినది

ఇందుమూలంగా తెలియ చేయునది. లంకోజి. లక్ష్మీ భర్త నాగభూషణ రావు అను నేను నా ఇంటి వద్ద నుంచి ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నం. 837/ 2004 ది తీసుకొని ఫొటోస్టాట్ నిమ్మిత్తం స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్దకు 01.04.2025 న పోయి చూ సుకునగా ఎక్కడో పడి పోయినది. ఎంత వెతికినను దొరకలేదు. ఈ డాక్యుమెంట్ ఎవ్వరికీ అయిన దొరి కిన వారు నాకు తెచ్చి ఇవ్వ గలరు. లేదా నా సెల్ నం. 83281 40808... కు ఫోన్ చేసి ఇవ్వ గలరు. ఈ డాక్యుమెంట్‌ను గతంలో ఎవరికి తాకట్టు పెట్టడం గాని, హామీ ఉండటం గాని, దీనిపైన బ్యాంకు లోన్లు తీసు కొని ఉండుట గాని చెయ్యలేదని నా సమ్మితిన తెలియ చేయు చున్నాను.

నా అడ్రస్:–
లంకోజి. లక్ష్మీ, భర్త. నాగభూషణ రావు,
డోర్.నం. 3–289/2, 9వ లైన్,
పండరిపురం,చిలకలూరిపేట(పోస్ట్), పల్నాడు జిల్లా. సెల్ నం. 8329140808..

ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది

హైదరాబాద్ నివాసి అయిన కోగంటి రాజేష్ S/o సోమశేఖర రావుకు గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం, తుళ్ళూరు గ్రామ పరిధిలోని తుళ్ళూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో CS No. 2579/2018 & Doct.No. 2472/2018 నంబర్ గల రిజిస్టర్ డాక్యుమెంట్ సి.ఆర్.డి.ఏ ప్లాట్ నెంబర్ 8–89–414–2837–7–12 గల 250 గజాల కమర్షియల్ ప్లాట్ కు సంబంధించిన డాక్యుమెంట్ ఫోటోస్టాట్ నిమిత్తం 7–4–2025న తుళ్ళూరు సి.ఆర్.డి.ఏ కార్యాలయం నుండి ఆటోలో వెళుతుండగా ఎక్కడో పోయినది. దొరికినవారు ఫోన్ నెంబర్ – 7780799363 కు ఫోన్ చేసి తెలియపరచ వలచినదిగా మనవి.

ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా క్రీడలు

ప్రజాశక్తి – మాచర్ల : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జూలకంటి గౌతమ్‌రెడ్డి, అక్కిరెడ్డి, చిరంజీవి రెడ్డి, బోయ వెంకటరామిరెడ్డి, దుర్గెంపూడి శశిభూషన్‌రెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక శ్రీకాసుబ్రహ్మానం దరెడ్డి ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి టెన్నిస్‌బాల్ మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంబించి మాట్లాడారుకార్యక్రమంలో టిడిపి నాయకులు దుర్గారావు, చినవెంక ట్రామి రెడ్డి, లాలాగౌడ్ పాల్గొన్నారు.

సేల్‌డీడ్, పాస్‌పుస్తకాలు పోయినవి

కట్టా వినోద్ తండ్రి పిచ్చయ్య కట్టమూరు గ్రామం, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా పాస్ బుక్ బేరింగ్ G225480, ఖాతా నెం. 433., ఎల్ పి నెం.862,డి నెం. 144–4కి సంబంధించిన 0.5260 సెంట్ల విస్తీర్ణం గల భూమి గోరంట్లగ్రామం, సత్తనపల్లి మండలం, పల్నాడుజిల్లాలో ఉంది. కట్టమూరు గ్రామం నుండి సత్తెనపల్లి వెళుతుండగా పొలం యొక్క ఒరిజినల్ రిజిస్టర్ సేల్‌డీడ్ డాక్యు మెంట్, పాస్ పుస్తకాలు పోగొట్టుకున్నాను. కావున ఎవరికైనా ఈ పత్రాలు దొరికినట్లయితే దయ చేసి ఈ చిరునామాకు ఫోన్ చేయగలరు లేదా సత్తెనపల్లి పోలీస్ స్టేషన్ కు అందజేయ గలరు. అట్లు కాకుండా సదురు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికి వాటిని దుర్వినియోగపరిస్తే చట్టపరంగా నేను తీసుకొను చర్యలకు బాద్యులగుదురని తెలియజేయడమైనది.

రైతు సాధికారితకు పెద్దపీట

ప్రజాశక్తి – వెల్దుర్తి

రాష్ట్రంలో వ్యవసాయానికి, రైతు సాధికారితకు ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. వెల్దుర్తి మండలం, వెల్దుర్తి గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ద్వారా మంజూరైన వ్యవసాయ పని ముట్లను రైతులు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికా రులు, తెలుగు దేశం పార్టీ వెల్దుర్తి మండల నాయకులు చిరంజీవి రెడ్డి, పెద్ద వెంకట రామి రెడ్డి పాల్గొన్నారు.

మద్యం షాపును తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

మద్యం దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి – రాజుపాలెం

మండలంలోని రెడ్డిగూడెం, చౌట పాపాయపాలెం గ్రామాలలో ఉన్న ప్రైవేటు మద్యం షాపులలో సత్తెనపల్లి ఎక్సైజ్ సిఐ విజయ్ కుమార్, ఎస్ఐ కె. నాగలక్ష్మీ సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో షాపు సేల్స్ మెన్‌కు పలు సూచనలు సూచించారు. ఎంఆర్పీ ధరకే మద్యం అమ్మాలని, ఎకౌంటు రిజిష్టర్స్ అప్డేట్ చేయాలని, ఎమ్మార్పీ ధరల పట్టికను ప్రదర్శించాలని, తప్పనిసరిగా అనుసరించాలని అన్నారు. ఎంఆర్‌పి ధరాలు కంటే ఎక్కువ ధరలకు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ

హత్య కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి– తాడేపల్లి

రెండు రోజుల సీతానగరం సెటిల్మెంట్ కాలనీలో జరిగిన హిట్లా వర్ధన్ బాబు హత్య కేసులో నిందితులైన తాడేపల్లికి చెందిన తొత్తుకు భరత్, ఇసుకపల్లి ప్రకాష్‌ను మంగళవారం అరెస్టు చేసినట్టు తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ రాజు తెలిపారు. ఎస్పీ సతీష్ కుమార్ పర్యవేక్షణలో మంగళగిరి డిఎస్పి మురళీకష్ణ నేతృత్వంలో హత్య జరిగిన 24 గంటల్లోనే నిందితులు అరెస్టు చేసినట్టు సిఐ తెలిపారు. ఎస్సై ఖాజావలి పాల్గొన్నారు.

KAVURI SUBBARAO COLLEGE OF NURSING
K.S.R. Nagar, Kalyani Nagar Extention, Palakaluru Road, Guntur-6.
Cell : 95732 72727, 98499 29919

M.Sc (N) MANAGEMENT SEATS (GIRLS ONLY)

ADMISSION NOTIFICATION 2024-25

No.	M.Sc. (Nursing) Specialities	Total No.of Seats
1.	Medical & Surgical (Nursing)	2
2.	Psychiatry (Nursing)	2
3.	Obstetrics & Gynecology (Nursing)	2
4.	Community Health (Nursing)	2
5.	Paediatric (Nursing)	2

NO DONATION ★ M.Sc. (N)

మేనేజ్‌మెంట్ సీట్స్ కన్వీనర్ ఫీజుకే ఇవ్వబడును

ఎన్నికల ప్రకటన

ది కాకతీయ మ్యూచ్ వల్లి ఎయిడెడ్ త్రిఫ్ట్ & క్రెడిట్ కో– ఆపరేటివ్ సొసైటీ లి., తెనాలి.

కొత్తపేట, తెనాలి,

(రి. నెం. A.M.C. / G.N.T. / D.C.O. / 2001 / 532)

పై తెలిపిన సొసైటీలోని పాలకవర్గ సభ్యులైన **శ్రీ గ్రంథి చంద్రమౌళీశ్వరరావు, శ్రీ వి.వి.వి. శివ ప్రసాదరావు గార్ల** పదవీకాలం ది. 30–04–2025తో ముగియ నున్నందున ఏర్పడుచున్న రెండు పాలకవర్గ సభ్యుల పదవులకు **ది. 30–04–2025 నుండి ది. 30–04–2030** వరకు పదవీ కాలానికి రహస్య ఓటింగ్ ద్వారా ఎన్నికలు నిర్వహించబడును. ఓటింగు అర్హత కలిగిన సొసైటీ సభ్యులు ఎన్నికల్లో పాల్గొనవచ్చును. ఇతర వివరములకు సొసైటీ కార్యాలయములో గాని, ఎన్నికల అధికారిని గాని సంప్రదించవచ్చును.

1. **09–04–2025 :** బుధవారము – ఎన్నికల ప్రకటన
2. **16–04–2025 :** బుధవారము – ఓటర్ల జాబితా ప్రకటన
3. **18–04–2025 :** శుక్రవారము – నామినేషన్లు దాఖలు చేయుటకు
   ఉదయం గం॥ 10–00 ల నుండి మధ్యాహ్నం గం ॥ 1–00 వరకు
4. **19–04–2025 :** శనివారము – నామినేషన్లు పరిశీలన
   ఉదయం గం॥ 10–00ల నుంచి సొసైటీ కార్యాలయములో
5. **21–04–2025 :** సోమవారము నామినేషన్లు ఉపసంహరణ
   ఉదయం గం॥ 10–00ల నుండి మధ్యాహ్నం గం॥ 2–00ల వరకు
6. **21–04–2025 :** సోమవారము – తుది జాబితా ప్రకటన సాయంత్రం గం॥ 5–00లకు
7. **30–04–2025 :** బుధవారము – పోలింగ్ సొసైటీ కార్యాలయము, తెనాలిలో
   ఉదయం గం॥ 10–00ల నుండి మధ్యాహ్నం గం॥ 2–00ల వరకు

ఎన్నిక రహస్య పద్ధతిన జరుపబడును. తుది ఓటర్ల జాబితా ది. 30–4–2025 బుధవారము సాయంత్రం గం॥ 4–00లకు ప్రకటించబడును. ఎన్నికల్లో పాల్గొను అభ్యర్థులు రుసుము చెల్లించి ఓటర్ల లిస్టు పొందవచ్చును.

తెనాలి
05–04–2025

ఇట్లు
సం/– కె. కృష్ణయ్య, ఎలక్షన్ ఆఫీసర్
అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ కో–ఆపరేటివ్ సొసైటీస్ (రిటైర్డ్).

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO.3001 OF 2023

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ...Plaintiff

And

Sri Magbul Baig, S/o. Dawood Baig, aged about 68 years,Occ;Business, Chappal Shop, R/o. 17-3-22, Islampet, Tenali-522201. ...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.2,25,779.54Ps. (Rupees Two Lakh Twenty Five Thousand Seven Hundred Seventy Nine and Fifty Four Paise only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to 15-04-2025 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036

IN THE COURT OF THE HON'BLE MACT-CUM - CHIEF JUDGE. CITY CIVIL COURT, AT: HYDERABAD
M.V.O.P No. 2036 OF 2024

Between:
T. Parvatheesam Sahu & others ...Petitioners

AND

N. Srinivas Rao & others ...Respondents

R-2. Rachamsetty Ravi, S/o. Rachamsetty Naga Mallikharjuna Rao, Aged: 50, Occ: Owner of the crime vehicle, R/o. H. No. 2-96-B, Rail pet, Duggirala, Duggirala, Guntur District, Andhra-Pradesh-state. Pin 522330

Please take notice that the above-named petitioner filed the above case, claiming compensation for Death of T. Srikanth, S/o. T. Parvatheesam sahu, in the accident that occurred 18.07.2024 due to the rash and negligent driving of driver of the crime vehicle Goods Carriage Lorry B.No. AP-27-UB-7769 against you. You are here by summoned to appear before this Hon'ble court in person or through your counsel on: **16-04-2025** At: **10:30** A.M and the case is posted for your appearance and counter on the above said date, failing which, matter will be decided against you as per Law.

"By order of the Hon'ble court"
J.RAMESH M.A, LL.M,
Advocate,
Office: Plot No. 75, New, Bhavani Nagar, Road No.4. Boduppal, Medchal-Malkajgiridist
Cell No: 9948374599

IN THE COURT OF THE MVACT CUM SMALL CAUSE CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
M.V.O.P.No. 2280 OF 2023

Between:
Sadaraboina Sumaja ... Petitioner

A N D

Konda Anusha and Others ...Respondents

To,
Sreeman Korrapati, S/o. K. Bhaskar Rao, Aged 28 Years, Occ: Driver, R/o. SC Colony, Siripuram, Medikonduru, Guntur District-522401.

Please take notice that the above petitioner had filed the case for grant of compensation for the injuries sustained by name Sadaraboina Sumaja, in a motor vehicle accident which occurred on 06-08-2023 under the limits of **P.S. Vadulapalli.**

The above case is posted to **24-04-2025 at 10.30 AM** for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an Advocate, else the case will be decided exparte.

[BY ORDER OF THE COURT]
Sd/- **K. ANAND REDDY,**
D. VENKAT RAMANA, Advocates
COUNSELS FOR THE PETITIONERS
Off: Flat No. 212, Jamuna Towers,
Opp: Yashoda Hospital, Malakpet,
Hyderabad-500036.
Cell: 9848052455, 9848051707

మే10న జాతీయ లోక్ అదాలత్

న్యాయమూర్తి ఎస్.శ్రీనివాసకళ్యాణ్

శ్రీనివాసకళ్యాణ్

ప్రజాశక్తి - మాచర్ల :
స్థానిక కోర్టు ఆవరణలో మే 10వ తేదిన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు న్యాయమూర్తి ఎస్ శ్రీనివాస కళ్యాణ్ తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ లోక్అదాలత్‌లో అన్ని రకాల సివిల్ కేసులు, భరణం, గృహ హింస కేసులు, బ్యాంకు కేసులు, రాజీ చేయదగిన క్రిమినల్ కేసులు, ముందస్తు రాజీ చేసుకోదల్చిన కేసుల్లోని ఇరు పక్షాల మధ్య సామరస్య పూర్వకంగా రాజీ చేసి పరిష్కరిస్తామన్నారు. మాచర్ల న్యాయస్థానాల పరిధిలో పైరకాల కేసుల్లోని కక్షిదారులు రాజీ వలన అనేక ప్రయోజనాలు ఉంటాయని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న విఆర్ఏలు

అదనపు పనిభారాన్ని తొలగించాలని వినతి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీఆర్ఏలపై ఆదనపు భారం మోపిందనీ, నిబంధనలకు విరుద్ధంగా నైట్ డ్యూటీలు, ఇసుకర్యాంపులు, రైస్ మిల్లు డ్యూటీలు చేయిస్తున్నారని, అదనపు పని భారం నుండి మినహాయించాలని కోరుతూ వీఆర్ఏలు మంగళవారం తహశీల్దార్ కిరణ్‌కుమార్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎనిమిదిఏళ్లుగా జీతాలు పెరగలేదని, టిఏ, డీఏలు కూడా చెల్లించడంలేదు. దాంతో తమ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయన్నారు. ఏవిధమైన భద్రత, రక్షణసౌకర్యాలు కల్పించడంలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా వున్న వీఆర్వో, అటెండర్, డ్రైవర్, వాచ్‌మెన్ పోస్టులను భర్తీ చేయటం లేదని, ఏళ్ల తరబడి ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వీఆర్ఏలు వయోపరిమితి మించిపోతుందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటర్ విద్యార్హతగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. జీతాలు పెంచి, డిఏను కలిపి ఇవ్వాలని కోరారు. తమ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

రేపు చలో విజయవాడ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల
మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 10వ తేదీన చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొనుటకు అనుమతి కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల మున్సిపల్ మేనేజర్‌కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆప్కాస్ సమస్తను రద్దుచేసి, కాంట్రాక్టు ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పే విధానాన్ని వ్యతిరేకించాలని, ఏళ్ళ తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈనెల 10వ తేదీ జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సమస్యలతో కూడిన పత్రాన్ని మున్సిపల్ మేనేజర్ వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కార్మికులు కుంభా కొండలు, అంగిడి ఆంజనేయులు, బత్తుల గంగాధర్ రావు , కంప సాగర్ బాబు పాల్గొన్నారు.

వేసవి కార్యాచరణపై ఇన్‌ఛార్జి మంత్రి సమీక్ష

జాబ్ మేళా క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - అమరావతి
అమరావతిలో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ కుమార్ అధ్యక్షతన పెదకూరపాడు నియోజకవర్గంలోని అన్నీ శాఖల అధికారులతో జరిగిన సమీక్షా సమావేశం. సమావేశంలో పాల్గొన్న పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్, ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవి, ఎంపి లావు శ్రీకష్ణదేవరాయలు పాల్గొన్నారు. సాగు నీటి పారుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని గొట్టిపాటి రవి అన్నారు. వేసవిలో వచ్చే నీటి సమస్యలను ఎదుర్కొనేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సూచించారు. పేదలకు ఉపాధి కల్పించడమే ఉపాధి హామీ పథకం లక్ష్యమనీ, ఆ దిశగా అధికారులు పని చేయాలని తెలిపారు. దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపి శ్రీ కష్ణ దేవరాయలు కోరారు. పంచాయితీ రాజ్‌లో జరుగుతున అభివృద్ధి పనులను నాణ్యతా లోపం లేకుండా చేయాలని ఆదేశించారు. రానున్న సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చేరే వారి సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ శాఖలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో 2025- 2026 వార్షిక సంవత్సరంలో జాబ్ మేళా క్యాలెండర్‌ని పల్నాడుజిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని అమరావతిలో ఆవిష్కరించారు. పల్నాడు జిల్లా ఇన్చార్జి మినిస్టర్ గొట్టిపాటి రవికుమార్ పార్లమెంటు సభ్యులు లావు శ్రీకష్ణదేవరాయలు, కలెక్టర్ అరుణ్‌బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ గనూరే సమక్షంలో జాబ్ మేళా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గొట్టిపాటి రవికుమార్ మాట్లా డుతూ ఈ అవకాశాన్ని మన పల్నాడు జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పలనాడు జిల్లా నైపుణ్య అభివృద్ధికారి ఈ తమ్మాజీ రావు, జిల్లా అధికారులు లోకల్ నాయకులు పాల్గొన్నారు.

అత్తలూరు గ్రామంలో బంక ఆదాము తన పొలంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో. మామిడి, మునగ, అరటి, ఆకుకూరలు బంక అదాము తన పొలంలో పండించారు. మంగళవారం కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ బంక ఆదాము పొలాన్ని సందర్శించారు. ఎరువులు, పురుగు మందులు లేకుండా.. ఘనజీవామృతం, ద్రవజీవామృతం ను వాడుతూ మూడేళుగా మామిడిపండ్లు పండిస్తున్నారు. ఈ సంవత్సరం మామిడిపంట ఆశాజనకంగా ఉండదని దాదాపు పది క్వింటాళ్లపైన మామిడి పండ్లు దిగుబడి చేతికి వచ్చే విధంగా ఉన్నాయని ఆదాము కలెక్టర్‌కి చెప్పారు. కిలో రూ. 120ల ధర పలుకుతుండడంతో ప్రజలు కొనుగోలు చేస్తున్నారని మిగిలిన మామిడి పండ్లను అత్తలూరు ఆర్గానిక్ స్టోర్ వారి సహాయంతో మార్కెటింగ్ చేస్తున్నామని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధా నాన్ని అవలంబించి ఆరోగ్యవంతమైన పంటలు పండిం చుకుని భూమిని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట మండల వ్యవసాయ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డిపియం అమలకుమారి ఉన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లిలో తొట్టి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న పశువుల నీటి తొట్టి నిర్మాణ పనులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు మంగళవారం పరిశీలించారు. సత్తెనపల్లి మండ లం నందిగామ గ్రామంలో కలెక్టర్ పర్యటించి నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి లో పశువులు, గొర్రెలకు దాహార్తిని తీర్చేందుకు గ్రామాల్లో పశువుల తాగునిటీ తొట్టిలు నిర్మిస్తున్నామని చెప్పారు. రెండు రోజుల్లో పశువుల తాగు నీటి తొట్టిల నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ అధికా రుల ఆదేశించారు. అనంతరం ముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలో జరుగుతున్న పంటకాలువల పూడిక తీత పనులను పరిశీలించారు.కలెక్టర్ వెంట డ్వామా పీడి సిద్ద లింగమూర్తి, ఎపిడి పీ.వి. నారాయణ మండల పార్టీ నాయకులు, అమరేశ్వరావు కూటమి నాయకులు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయ పొలాలను సందర్శించిన కలెక్టర్

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట
పాత గ్యాస్ ధర 880 రూ. ఉన్నదని దానికి కొత్తగా 50 రూ. పెంచి ప్రస్తుతం 930గా అమ్ముతున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి పెరుబోయిన వెంకటేశ్వర్లు మంగళవారం తీవ్రంగా దుయ్య బట్టారు. ప్రజలపై అదనపు భారం వేస్తూ, కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని బిజెపి ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం వేసే విధంగా గ్యాస్ రేటు పెంచటం అన్యాయమన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటికే 9 సార్లు గ్యాస్, పెట్రోల్, డీజిల్ రేట్లు విపరీతంగా పెంచి, వినియోగదారులపై భారాలు వేశారని ఆయన విమర్శిం చారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలతో పాటుగా ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన గ్యాస్ ధర లను, పెట్రోల్ డీజిల్ ధరలను,ఆస్తి పన్ను, విద్యుత్ చార్జీలు, త్రు ఆఫ్ ఇంకా అద నపు చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ప్రజాశక్తి - అమరావతి
సామాన్య ప్రజల పైన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెంచి సామాన్య ప్రజానీకంపై భారాల మోపిన కేంద్ర ప్రభుత్వం చర్యను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుంది ప్రజలకు ఉపాధి లేక అర్ధాకలతో అలమటిస్తున్న సామాన్య ప్రజానీకంపై పిడుగుపాటుగా గ్యాస్ ధరల పెంచడం అన్యాయమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి సూరిబాబు ప్రకటనలో అన్నారు. గ్యాస్ ధరపై రూ.50లు, పెట్రోలు డీజిల్ సుంకం లీటర్ రెండు రూపాయలు పెంపు వలన వివిధ వస్తువులపైన అధిగ ధరలు పడే అవకాశం ఉందని సూరిబాబు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల్ని నిరసించాలని కోరారు పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అన్నారు.

20వ రోజుకు మున్సిపల్ పారిశుధ్య కార్మికుల ఆందోళన

భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
సమాజంలో అన్ని రకాల దోపిడీ, అణిచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న సిఐటియు ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించిందని అదే మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని సిఐటియు మండల నాయకులు షేక్. సిలార్ మసూద్ అన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పల్నాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 20 వ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్మికులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిలార్ మసూద్ మాట్లాడుతూ నెల మొత్తం పని చేసినా 10 నుండి 15 రోజులకు మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నారని తాము ఆప్కాస్ లో ఉన్నప్పటికీ సమాన పనికి సమాన వేతనం రూ 21 వేలు ఎందుకివ్వరని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు జీవరత్నం, వీరకుమార్, నరసింహా రావు, నవీన్, కపారావు, సమాధానం, ఇంద్రయ్య, జె.శ్రీను, దేవదానం, వీరయ్య, రాజు, ఖాదర్బాషా, సాంబయ్య, జగన్నాథం, సాల్మన్, నాగరాణి, మల్లేశ్వరి, వీరమ్మ, లత, నాగమణి, సెల్మి పాల్గొన్నారు.

నేడు టిడిపి కార్యాలయంలో స్పందన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నేడు టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం స్పందన (పిజిఆర్.ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు నరసరావుపేట నియోజకవర్గ టిడిపి కార్యాలయం నుండి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని కుల మత పార్టీలకతీతంగా నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను వివరించి పరిష్కరించుకోవాలన్నారు.

సాగర్ డ్యాం పై తెలంగాణ వైపు సిఆర్‌పిఎఫ్ పహారా ఉపసంహరణ

ప్రజాశక్తి - విజయపురిసౌత్
నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై తెలంగాణ వైపు విధులు నిర్వహిస్తున్న ములుగు 39 బెటాలియన్ సీఆర్పీఎఫ్ దళాలు సోమవారం మధ్యాహ్నం 1.45 గంటలకు విధుల నుండి ఉపసంహరించుకున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆంధ్రవైపు పహారా కాస్తున్న విశాఖ పట్టణం 234 బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాసరావుకు 39 ములుగు బెటాలియన్ కమాండెంట్ రాఘవ చార్జ్ అప్పగించారు. ఆంధ్రా వైపునుండి సీఆర్పీఎఫ్ దళాలు తెలంగాణ వైపు గల డ్యాంమీదకు వెళ్ళారు. వీరు జూన్ 23వ తేదీ వరకు ఇక్కడే ఉండనున్నట్లు సమాచారం. గత 16 నెలలుగా తెలంగాణ వైపు తెలంగాణ వారు. ఆంధ్రవైపు నుండి ఆంధ్రబెటాలియన్ పహారాలో సాగర్ ప్రాజెక్టు ఉంది.. ప్రస్తుతం పూర్తి స్థాయి ప్రాజెక్టు విశాఖ పట్టణం బెటాలియన్ సహారాలోకి వెళ్లింది. తెలంగాణ ములుగు బెటాలియన్ నల్గొండ జిల్లా నందికొండ మున్సిపాలిటీ హిల్కాలనీలోని బాలవిహార్ లో బస చేశారు. సోమవారం రాత్రి సర్దుకోని 7 వాహనాలలో వెళ్లి పోయారు. రెండు నెలల క్రితం ఇలాగే అంతా సర్దుకోని ఉదయం వెళ్లి తిరిగి సాయంత్రం వచ్చి విధులలో చేరారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరించా లని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోరారు. తాడేపల్లిలో మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గం లో అభివృద్ధి ులు సమస్యలపై చర్చించారు. వినతి పత్రాలను అందించారు. సమస్యలు తర్వాత పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు.

గుండిమెడ గ్రామంలో సిపిఎం నాయకుల నిరసన, తాడేపల్లిలో సిపిఎం నాయకుల నిరసన, తాడికొండలో నిరసన తెలియజేస్తున్న సిపిఎం నాయకులు

గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ప్రజలపై అదనపు భారం వేస్తూ, కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుండిమెడ గ్రామంలో మంగళ వారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. సిపిఎం గుండిమెడ గ్రామ కార్యదర్శి నాగ పోగు విజయరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు పాల్గని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం వేసే విధంగా గ్యాస్ రేటు యాభై రూపాయలు పెంచటం అన్యాయమన్నారు. ఒకవైపున నిత్యవసర వస్తువులు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతుంటే గోరుచుట్టు రోకటి పోటులా అదనంగా గ్యాస్ రేటు పెంచడం దుర్మార్గమన్నారు. సిపిఎం తాడేపల్లి మండల సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు సామాన్య, మధ్యతరగతి, పేద ప్రజలపై అదనపు భారాలు పడతాయని ఆయన మండి పడ్డారు. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, మాట్లాడుతూ ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తుందని తక్షణమే పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుడివాడ సామ్యవాదం, తురక సాంబయ్య, పిల్లి పాములు, జోనేషు, నరసయ్య, దేవదాసు, నాగరాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

ఇటీవలనే మనుషులు అత్యవసరంగా వినియోగించే ఔషధాల రేట్లు పెంచిన కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇళ్లల్లో వినియోగించే గ్యాస్ బండ ధరలు పెంచడం పట్ల సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఉండవల్లి సెంటర్లో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం.రవి మాట్లాడుతూ గ్యాస్ ధరలు పెంచడం అంటే దాని ప్రభావం ఇతర నిత్యావసర సరుకుల ధరలపై కూడా పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, ఆర్మీ రాఘవయ్య, సిహెచ్ సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం పట్టణ కమిటీ నాయకులు వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. పెంచిన ధరలను నిరసిస్తూ మంగళవారం సాయంత్రం బోస్ బొమ్మ సెంటర్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, పల్లె కఅష్ణ, డి.శ్రీనివాస్ కుమారి, జి సుబ్బారెడ్డి, కే.బాబురావు, ఎస్ కే భాష, వి రామారావు, బి దశరథ రామ్ రెడ్డి, డి కోదండరామయ్య, పి,లక్ష్మణరావు, వై కోటేశ్వరరావు, జై శేషయ్య, బి గోపిరెడ్డి, రామారావు, పా లగాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం, మంగళగిరిలో నిరసన తెలుపుతున్న సిపిఎం, సిపిఐ శ్రేణులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని ఆత్మకూరులో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని, పేదల మీద భారాలు వెయ్యబోమని హామీనిచ్చిన కూటమి ప్రభుత్వం గ్యాస్ భారంపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. ప్రజలు ఇప్పుడు వ్యతిరేకించకపోతే భవిష్యత్తులో మరింత భారాలు పడతాయని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు జి.అజయ్ కుమార్, సిహెచ్.సీతారామాంజనేయులు, సిహెచ్. జనార్దనరావు, వి.సుబ్రహ్మణ్యం, డి.పద్మనాభశర్మ, వి.సురేష్, జి.లక్ష్మి, కె.లక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

గ్యాస్ ధరల పెంపును వెంటనే ఉపసంహరించు కోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో పెంచిన గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అజయ్కుమార్ మాట్లాడార. నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి ఏ ప్రభాకర్, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వర రావు, తుడిమెళ్ళ వెంకటయ్య,పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని పొనుగుపాడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొంగర రాఘవయ్య, గుంటుపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి చింతల భాస్కర్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం తాడికొండ బస్టాండ్ వద్ద పెంచిన ధరలను తగ్గించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం గృహ అవసరాలకు వాడుకునే సిలిండర్ పై 50 రూపాయల పెంచడం దారుణమని అన్నారు. కార్యక్రమంలో ఇమ్మడి రామా రావు, శృంగారపాటి బాబురావు, జొన్న కోటిరెడ్డి, బాణావత్ భద్రయ్య, జోజి, సుబ్బారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు లేని పెట్రోల్ బంక్

- నిబంధనలకు పాతరేస్తున్న నిర్వాహకులు
- తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న వినియోగదారులు

ప్రజాశక్తి - తెనాలి

పెట్రోల్ బంక్ నిర్వాహకులు నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. బంకులో స్టాక్ వివరాలు ఉండవు, కార్యాలయం ఉండదు. రికార్డుల నిర్వహణ భగవంతునికే ఎరుక. బంక్ కు వెళ్లేందుకు కనీసం దారి కూడా లేదు. కార్ ఏదైనా పెట్రోల్ కోసం వెళ్తే తిరిగి బయటికి రావాలంటే ప్రహసనమే. పట్టణంలోని శివాజీ చౌక్ కూడలిలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పనితీరు ఇలా ఉంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఓ ప్రతిష్టాత్మకమైన సంస్థ. దీని పరిధిలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకులపై వినియోగదారులకు ఓ నమ్మకం. అయితే పట్టణంలో శివాజీ చౌక్ లో నిర్వహిస్తున్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తుంది. కనీస సౌకర్యాలు లేకుండా బంక్ నిర్వహణకు అనుమతులు ఎలా వచ్చాయన్నది ప్రశ్నార్ధకం. ప్రధానంగా బంకులోకి వెళ్లేందుకు మట్టి రోడ్డు ఉంది. అది కూడా డ్రైనేజ్ పై కుంగిపోయి ఉంది. ఇక లోపలికి వెళితే బయటకు వచ్చేందుకు మార్గమే లేదు. సైడ్ డ్రెయిన్ నిర్మాణంలో ఉండటంతో బంకులోకి వెళ్లిన వాహనాలు తిరిగి రావాలంటే వెళ్లిన దారిన బయటకు రావాల్సిందే. ఇది తీవ్రమైన అసౌకర్యాన్ని కలిగిస్తుంది. వాస్తవానికి పెట్రోల్ బంక్ నిర్వహించే ప్రాంతంలో దానికి సంబంధించిన కార్యాలయం, రికార్డుల నిర్వహణ, అవసరమైతే వినియోగదారులు ఉపయోగించుకునేందుకు టాయిలెట్స్, వాహనాల కు గాలి నింపేందుకు ఎయిర్ కంప్రెసర్, సిబ్బంది ఉండాలి., ప్రతిరోజు స్టాక్ వివరాలు ప్రత్యేకమైన బోర్డుపై ప్రదర్శించాలి. కానీ బంకుకు సంబంధించి నిర్వహణ ప్రాంతంలో కార్యాలయం కానీ, స్టాక్ బోర్డులు కానీ లేవు. ఇక పెట్రోలు, డీజిల్ వాహనాలకు నింపేందుకు సిబ్బంది కూడా అంతంత మాత్రమే. ఖర్మగాలి బంకులోకి వస్తే వినియోగదారులకు నిరీక్షణ తప్పదు. ఇక రాత్రి వేళ బంకులో పనివారే ఉండరని, మైనర్లతో పనిచేయిస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. ప్రధాన కూడలిలో ఉన్న బంకు నిర్వహణలో అలసత్వంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బయటికి కనిపించే పరిస్థితులే ఇలా ఉంటే అండర్ గ్రౌండ్ లో పెట్రోల్ ట్యాంక్ మెయింటెనెన్స్ ఎలా ఉందోనని వినియోగదారుల్లో ఆందోళన ఉంది. పట్టణము నుంచి బుర్రిపాలెం వెళ్లే మార్గం కావడంతో ఇక్కడ అధిక మొత్తంలో ఆటోలు, వాటికి స్టాండ్ ఉంది. దీనికి తోడు సమీపంలోని విద్యాసంస్థల వాహనాలు, ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన వాహనాలకు ఈ బంకు అతి చెరువులో ఉంది. ఫలితంగా వాహనాల తాకిడి అధికంగానే ఉంటుంది. అయితే ప్రజలకు అవసరమైన ప్రాంతంలో బంకు ఉన్న నిర్వహణ వైఫల్యం విమర్శలకు తావిస్తుంది. గతంలో కూడా ఈ బంకు నిర్వహణలో పలు ఆరోపణలు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని, వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని వారు కోరుతున్నారు.

దారిలేని బంకు నుంచి బయటికి వచ్చే మార్గం

మట్టి రోడ్డుతో పెట్రోల్ బంక్ లోపలికి వెళ్లే మార్గం

తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకుంటాం

పెట్రోల్ బంక్ నిర్వహణ లోపాలు మా దృష్టికి రాలేదు. తక్షణమే పెట్రోల్ బంకును పరిశీలించి, నిర్వాహకులతో మాట్లాడి, నిర్వహణలో ఎలాంటి లోపాలున్నా ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం. వినియోగదారులకు అసౌకర్యం లేకుండా చూస్తాం.

-కె.వి. గోపాలకృష్ణ, తహశీల్దార్, తెనాలి

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

అన్ని ప్రధాన కేంద్రాల్లో చలివేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి - దుగ్గిరాల

గ్రామంలోని అన్ని ప్రధాన కేంద్రాలలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని సర్పంచ్ బాణావత్ ఖుషి బాయ్ అన్నారు. స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద మంగళవారం ఆమె చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. మొదటి రోజు మజ్జిగ పంపిణీ చేశారు. తర్వాత వర్షాలు ప్రారంభం అయ్యేవరకు వేసా కాలం మొత్తం చలివేంద్రం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాణావత్ వెంకటేశ్వర నాయక్ జి వెంకటేశ్వరరావు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా బైరబోయిన

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా స్థానిక పార్క్ రోడ్డు యాదవ్‌పాలెంకు చెందిన బైరబోయిన పద్మావతి నియమితు లయ్యారు. ప్రభుత్వం ఇటీవల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా జవ్వాది కిరణ్ చంద్, వైస్ చైర్మన్‌గా వై.భాగ్య రావులను నియమించారు. మంగళవారం ప్రకటించిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ల జాబితాలో పద్మావతి యార్డ్ డైరెక్టర్ గా స్థానం సంపాదించారు. పద్మావతి మావయ్య స్వర్గీయ బైరబోయిన కోటేశ్వరరావు టీడీపీ కౌన్సిలర్ గా పని చేశారు. ప్రస్తుతం భర్త బైరబోయిన శ్రీనివాసరావు పట్టణ దేశం పార్టీ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా తమను మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా నామినేట్ చేసిన రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కు పద్మావతి, శ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్‌చైర్మన్, డైరెక్టర్‌ల నియామకం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా జవ్వాది కిరణ్ చంద్, వైస్ చైర్మన్ గా యర్రగుంట్ల భాగ్యారావు(బేతపూడి), డైరెక్టర్ లుగా నైనాల లావణ్య (మంగళగిరి టౌన్),జగ్గారపు నాగ కుమారి (బీజేపీ(మంగళగిరి టౌన్),మేడిశెట్టి కిషోర్ (జనసేన) (నూతక్కి), షేక్ తస్లీమ్ (జనసేన) (నవులూరు), భైరబోయిన పద్మావతి (మంగళగిరి టౌన్),మాన్యం మల్లీశ్వరి (ఆత్మకూరు), ఎంద్రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి (నూతక్కి), నల్లగొండ పరమేశ్వరరావు (మంగళగిరి టౌన్),ఉయ్యాల శ్రీనివాసరావు (తాడేపల్లి టౌన్), వల్లభాపురం స్వర్ణకుమారి (ఉండవల్లి), వీరిశెట్టి శ్రీనివాసరావు (చిర్రావూరు), షేక్ మస్తాన్ (దుబాయ్ మస్తాన్) (తాడేపల్లి టౌన్), నక్క రాజేశ్వరి (మంగళగిరి టౌన్) లు నియమించారు.

126వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఏ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు న్యాయంగా తమకు రావాల్సిన బకాయిల కోసం చేస్తున్న రిలే దీక్షలు మంగళవారం నాటికి 1026వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఎస్ కే కసిం, ఎస్ కే ఏమాంబి, ఎన్ సుబ్బారావు, సిహెచ్ పిచ్చయ్య, కె . అగ్గయ్య కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రస్తుతం మంత్రి నారా లోకేష్ ఇచ్చిన ఆమె మేరకు కార్మికుల సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం గురవయ్య యెహెూషువ, టి నాగేశ్వరరావు, ఈ సారమ్మ, ఎం శివకుమారి, కె అంకమ్మ, యు రమణ, బి సూర్య ప్రకాష్ రావు పాల్గొన్నారు.

పంట దెబ్బతిన్న రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చేతికి వచ్చిన పంట అకాల వర్షాలతో దెబ్బ తినడం బాధాకరమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. మంగళవారం నరసరావుపేట మండలం దొండపాడు గ్రామంలో అకాల వర్షంతో కల్లాలలో తడిసిన మొక్కజొన్నలు తడిసిన మొక్క జొన్న పంట పొలాలను అధికారులతో కలిసి పరిశీలించారు. రైతులు అధైర్యపడొద్దని అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. టిడిపి రైతు పక్షపాతి ప్రభుత్వమని రైతులకు అండగా ఉంటుం దన్నారు. గిట్టుబాటు ధర ఉన్నప్పటికీ అకాల వర్షం రైతులకు తీరని నష్టం చేసిందన్నారు. జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి అధికారులతో చర్చించి మార్క్ ఫెడ్ ద్వారా తడిసిన మొక్క జొన్నను కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామన్నారు. తహశీల్దార్ కె.వేణుగోపాలరావు, ఏడిఏ పి.మస్తానమ్మ, ఏఓ వి.నరేంద్రబాబు, టిడిపి నాయకులు కడియాల తాండవ కృష్ణ, గుత్తా అంకమ్మ చౌదరి, గాడిపర్తి సురేష్, పులిమి రామిరెడ్డి పాల్గొన్నారు.

మొక్కజొన్న రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్

చిన్నారులతో క్రికెట్ ఆడిన కలెక్టర్

ప్రజాశక్తి-అమరావతి

అత్తలూరు గ్రామంలో పంట పొలాలు, ప్రకతి వ్యవసాయ క్షేత్రం పరిశీలనకు వచ్చిన కలెక్టర్ పి.అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే దనుంజయ్ ఆట విడుపుగా పిల్లలతో కలిసి క్రికెట్ ఆడి పిల్లలలో ఉత్సాహం నింపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆటలు ఐక్యతను, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు దోహదం చేస్తాయన్నారు. శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందేందుకు క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు. ఎండాకాలం క్రికెట్ లాంటి ఆటలు సాయంత్రం వేళలో వాతావరణం చల్లబడిన తర్వాత మాత్రమే ఆడాలని పిల్లలకు హితవు పలికారు.

బ్యాటింగ్ చేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

కాల్వల్లో పూడికతీత పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రతిపాటి పుల్లారావు

ప్రజాశక్తి - యడ్లపాడు

రైతుల ప్రయోజనాల్లో కూటమిప్రభుత్వం రాజీపడదని, గోదావరి జలాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలన్న చంద్రబాబు సంకల్పం కచ్చితంగా సాకార మవుతుందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. నియోజకవర్గంలోని ఎన్.ఎస్.పీ కెనాల్ మెయిన్ కెనాల్ పరిధిలోని ఎన్.ఆర్ మేజర్, పెదనందిపాడు, తుర్లపాడు మేజర్ కాలువల్లోని కంప, పూడిక తొలగింపు పనుల్ని మంగళవారం ప్రత్తిపాటి ప్రారంభించారు. స్వయంగా ఎక్సకవేటర్ నడిపి పనులు ప్రారంభించిన అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. కోటిరూపాయల వ్యయంతో, ప్రధాన మేజర్లలో 24చోట్ల ప్రారంభించిన పూడిక తొలగింపు పనులు సకాలంలో పూర్తయ్యేలా అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని ప్రత్తిపాటి సూచించారు. నీటిప్రవాహానికి ఎక్కడ అడ్డంకులు ఉన్నాయో గుర్తించి, రైతుల అభిప్రాయాలు తెలుసుకొని పనులు చేయాలన్నారు. తొలగించిన కంపను కాలువగట్లపై వదిలేయకుండా వెంటనే తొలగించాలన్నారు. నీటిసంఘాల అధ్యక్షులు రైతులతో మాట్లాడుతూ, పనుల్ని నిత్యం పర్యవేక్షించాలని పుల్లారావు చెప్పారు. కంప, పూడిక తొలగింపు ఎప్పట్లోగా పూర్తిచేస్తారని ప్రత్తిపాటి ప్రశ్నించగా, నెలలోపు పూర్తిచేస్తామని అధికారులు, కాంట్రాక్టర్ సమాధానమిచ్చారు. నెలతర్వాత మరలా పనులు పరిశీలిస్తానని, రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే, సరిగా చేయని పనుల్ని మరలా కాంట్రాక్టర్‌తో చేయిస్తానని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, కుర్ర రత్తయ్య, వెంకట రత్తయ్య, రాఘవయ్య, మద్దూరి వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పోపూరి రామారావు, కందిమళ్ళ రఘు రామారావు, సుబ్బారావు, తోకలరాజేష్, పోతురాజు, కల్లూరి శ్రీనివాస రావు, డి.ఈ శ్రీనివాసరావు అధికారులు పాల్గొన్నారు.

ధరమ్ స్వరూప్ నాకార జయంతి వేడుకలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పెన్షన్ సమస్యల పై గళం విప్పిన ధరమ్ స్వరూప్ నాకార జయంతి వేడుకలు స్థానిక పెన్షన్ అసోసియేషన్ కార్యాలయంలో జె. లక్ష్మినారాయణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారా యణ మాట్లాడుతూ ధరమ్ స్వరూప్ నకార పెన్షనర్ల పాలిటీ దేవుడిగా అనివర్ణించారు. ధరమ్ స్వరూప్ నకార 1914 లో జన్మించి 1937 ఉద్యోగంలో అడుగుపెట్టి 1972లో ఉద్యోగ విరమణ చేశారు అన్నారు. ప్రధాన కార్యదర్శి కె బిఅర్జీ ప్రసాద్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలపై ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయం అన్నారు. ముందుగా సంఘ గౌరవ అధ్యక్షులు రామారావు నకార చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పోతులూరయ్య, కోశాధికారి రంగారెడ్డి, రామకోటయ్య, చంద్రయ్య, సైదులు, వెంట్రాం, రమాదేవి, జగన్నాదనాయుడు, జయానుల్లా, ఖాదర్‌వలి వున్నారు.

న్యాయవాదులపై దాడులకు నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

న్యాయవాదుల పై దాడులు అమానుషం అని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇరువురు న్యాయవాదులపై జరిగిన దాడిని ఖండిస్తూ నాలుగు కోర్థుల పరిధిలోని న్యాయవాదులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలోని గోదావరిఖని బార్ అసోసియేషన్ న్యాయవాది అయిన నూతి సురేష్ , అదేవిదంగా మెట్రో పాలిటీన్ క్రిమినల్ కోర్ట్ హైదరాబాద్ న్యాయవాది మూజ్జబాఅలీపై జరిగిన దాడి అమానుషం అన్నారు. ఈ దాడులకు పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో న్యాయవాదులు సయ్యద్ అబ్దుల్ రహీం, కె వెంకటేశ్వరావు, బిసంగీతరావు, సిహేచ్ చిన సత్యనారాయణ, పూజల వెంకటకోటయ్య, బిఎల్ చిన్నయ్య, పూదోటా రాజుపాల్గొన్నారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్

ఉపాధి హామీ పనులపై కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి-ముప్పాళ్ల: మండలంలో కలెక్టర్ పి.అరుణ్ బాబు మంగళవారం మండలంలోని మాదల గ్రామంలో పర్యటించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేస్తున్న పనులను క్షేత్రస్థాయిలో స్వయంగా పని ప్రదేశం కాడికి వెళ్లి పరిశీలించి ఉపాధి హామీ పని కూలీలతో మాట్లాడారు. ఎంత కాలంగా పనులు చేస్తున్నారు, ఉపాధిహామీ నిధులు సకాలంలో అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ భవానీ శంకర్,డిటి లక్ష్మీ ప్రసాద్,డ్వామా పిడి సిద్దలింగమూర్తి,ఏపిఓ ఏడుకొండలు పాల్గొన్నారు.

11వ తేదీ వరకూ ఆధార్ క్యాంప్‌లు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ : : పట్టణ ప్రజల సౌకర్యార్థం ఈ నెల 8వ తేది నుండి 11వ తేది వరకు ఆధార్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నట్లు కమిషనర్ దూళిపాళ్ళ వేణుబాబు తెలిపారు. బ్యాంక్ కాలనీ, రోప్‌వే కాలనీ సచివాలయాల్లో ఆధార్ ప్రత్యేక క్యాంప్‌లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫోన్‌నంబరు లింక్ చేయుట, అడ్రస్సు మార్పు, వేలి ముద్రల ధృవీకరణ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పన్నులపై అవగాహన కల్పిస్తున్న నరసింహారావు, వేణుబాబు

ముందస్తు ఆస్తి పన్ను చెల్లింపుపై 5 శాతం రాయితీ

చైర్మన్ పోలూరి నరసింహారావు, కమిషనర్ వేణుబాబు

ప్రజాశక్తి - మాచర్ల

ఎపి ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి చెల్లించే మున్సిపల్ ఆస్తి పన్నును ఈ నెల 30వ తేదిలోపు చెల్లించేవారికి ప్రభుత్వం 5 శాతం రాయితీ ఇస్తుందని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కమిషనర్ వేణుబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్నులను వెంటనే ఏక మొత్తంగా చెల్లించి ప్రభుత్వం కల్పించిన 5 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని వారు పన్ను చెల్లింపుదారులకు సూచించారు. నీటి కుళాయి పన్ను కూడ చెల్లించాలన్నారు. ఆదివారం కూడ మున్సిపల్ కార్యాలయంలో పన్ను చెల్లింపుదారుల కొరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.

క్యాంటీన్‌లో అల్పాహారం తీసుకుంటున్న కమిషనర్

అన్నా క్యాంటీన్‌లో రుచికరమైన పదార్ధాలు

కమిషనర్ డి వేణుబాబు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ఎపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోని పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌లో రుచికరమైన పదార్ధాలను అందిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కమిషనర్ డి వేణుబాబులు తెలిపారు. వారు మంగళవారం ఉదయం అన్నా క్యాంటీన్‌లో అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము అప్పుడప్పుడు క్యాంటీన్‌లో ఆహారం తీసుకుంటూ నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. అన్నా క్యాంటీన్‌లో ఆహారం తీసుకున్న వారు నాణ్యత, ప్రమాణాల అంశంలో వారి

సర్టిఫికెట్లతో చిన్నారులు

నారాయణ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక నారాయణ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డేని మంగళవారం విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ డెంటిస్ట్ భాగ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. పిల్లల ఆహార అలవాట్లు దంతాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులకు, విద్యార్థులకు సలహాలు, సూచన లు చేశారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా నారాయణ స్కూల్లో ఏజీఎం వై లక్ష్మణ రెడ్డి ప్రిన్సిపల్ కె. శేషగిరిరావు కోఆర్డినేటర్ ఎస్.కె గౌసియా బేగం వైస్ ప్రిన్సిపల్ నాగవర్ధిని, ఎస్.కె.రిహన, వసుంధర ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా ఇవ్వాలి : తహశీల్దార్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

అర్హులైనందరికీ రేషన్ సక్రమంగా అందివ్వాలని తహశీల్దార్ కిరణ్‌కుమార్ రేషన్ డీలర్లకు సూచించారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల సమావేశం జరిగింది. సమావేశంలో తహశీల్దార్ మాట్లా డుతూ లబ్దిదారులు ఎవరైన ఇకేవైసి చేయించుకోపోతే వారికి తెలయపరచాలని చెప్పారు. 5 సంవత్సరాలు దాటిన చిన్నారుల అధార్ కార్డు అప్‌డేట్ చేయించుకోవాలని, అధార్ అప్‌డేట్ తరువాత ఇకైవైసీ చేయించుకోవాలన్నారు. ప్రతినెల రేసన్ కార్డు దారులందరికి సరుకులు అందివ్వాలని, ఎవరైన అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

రిజిస్టర్‌లు పరిశీలిస్తున్న ఎక్సైజ్ సీఐ డి వెంకటేశ్వర్లు

మద్యం దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు ప్రోహిబిసిన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రొంపిచర్ల ,ఈపూరు మండలాలలోని మద్యం దుకాణాలలో తనిఖీ చేసినట్లు ఎక్సైజ్ సీఐ డి వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. రొంపిచర్ల గ్రామంలోని త్రికోటేశ్వర వైన్స్, ఎ ముప్పాళ్ళ గ్రామంలోని సెవెన్ హిల్స్ వైన్స్ దుకాణంలో తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించారు. మద్యం ధరలను నిర్ధారించేందుకు మద్యపాన వినియోగదారుల ద్వారా డెకొయ్ ఆపరేషన్ చేపట్టినట్లు సిఐ తెలిపారు. మద్యం దుకాణాల లైసెన్సు దారులు ప్రభుత్వ నిబంధనలను పాటించకపోతే చర్యలు ఉంటాయన్నారు.

12 నుండి వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - యడ్లపాడు : డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండలంలోని ఉన్నవలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నారు. అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యాన ఏప్రిల్ 12, 13, 14 తేదీలలో పోటీలు ఉంటాయి. మొదటి బహుమతి రూ10,116, రెండో బహుమతి రూ.5,116, మూడో బహుమతి రూ.3, 116 ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. మరిన్న వివరాలకు 91605 95502, 76589 04387, 88852 86173 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

అభాగ్య శిశువులకు అండగా ఊయల

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

అభాగ్య శిశువులకు అండగా ఊయల మిషన్ వాత్సల్య పథకం వుంటుందని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కమిషనర్ వేణుబాబు అన్నారు. మంగళ వారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, శిశు గృహ జిల్లా బాలల సంరక్షణ విభాగం నర్సరావుపేట ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్‌లో మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన ఊయలను చైర్మన్ పోలూరి నరసింహారావు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మీరు వద్దు అనుకుంటున్న బిడ్డను రోడ్డు పక్కన, కాలువలోను, చెత్త బుట్టలోను పడేయవద్దని అటువంటి వారి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఊయలలో వేయాలని కోరారు.

పారిశుధ్య కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

నిరసన తెలియజేస్తున్న పారిశుధ్య కార్మికులు, సిఐటియు నాయకులు,రాజధాని లోని అనంతవరం పారిశుధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి - తాడేపల్లి

పారిశుధ్య కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలిన గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు డిమాండ్ చేశారు. రాజధానిలోని పెనుమాక, ఉండవల్లి పంచాయితీ, ఉండవల్లి సెంటర్ మచ్చుర్ (3) పాయింట్ల వద్ద మంగళవారం నాడు మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు ఆర్ వేణు, సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి, వేణు, రవి మాట్లాడుతూ రాజధాని అమరావతి గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు. రాజధాని పారిశుధ్య కార్మికుల ఆందోళనకు గుంటూరు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సంఘీభావం తెలుపుతుందని అన్నారు. మూడో నెల జరుగుతున్న రాజధాని అమరావతి గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించకుండా సి ఆర్ డి ఏ అధికారులు, ఏజెన్సీ నిర్లక్ష్యం వహించటం ఒకరిపై ఒకరు వంకలు చెబుతూ జీతాలు సకాలంలో చెల్లించకుండా కాలయాపన చేస్తుండటం, కార్మికుల కుటుంబాలను పస్తులతో ఉంచడం దుర్మార్గమని అన్నారు. తక్షణం పెండింగ్ ఉన్న రాజధాని అమరావతి పారిశుధ్య కార్మికుల జీతాలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఏజెన్సీల వల్ల జీతం సక్రమంగా రాకపోగా వేధింపులు, ఇబ్బందుల ను కార్మికుల ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఆప్కాసు నుండి తొలగిస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు కోరారు. వేసవి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా మున్సిపల్ కార్మికులకు తెల్ల టోపీలు, కాటన్ టవల్స్ ,మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలని వారు కోరారు, ఈ నిరసన కార్యక్రమంలో గురవయ్య రాయప్ప సుందర్ రావు సుబ్బమ్మ మేరీ కోటేశ్వరమ్మ చిన్న బాబురావు పౌలు స్వరూప సువార్త దావీదు రాఘవేంద్ర కఅష్ణ మరియమ్మ స్వర్ణకుమారి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని గ్రామాల్లో పారిశుధ్య కార్మికుల నిరసనలు కొనసాగుతున్నాయి. పెండింగ్ జీతాలు చెల్లించాలంటూ పని విరామ సమయంలో కార్మికులు నిరసన తెలుపుతున్నారు. 'పెండింగ్ జీతాలు చెల్లించాలని, మా కడుపులు కాల్చొద్దంటూ..' కార్మికులు చేసిన నినాదాలు రాజధాని గ్రామాల్లో మార్మోగుతున్నాయి. మంగళవారం రాయపూడి, ఆనంతవరంలో కార్మికుల నిరసనలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి పాల్గని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు ఫిబ్రవరి, మార్చి నెల జీతాలు ఇవ్వలేదని, ఏప్రియల్ నెల గడుస్తున్నా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. రాజధాని పారిశుధ్య కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వనందుకు గత రెండు రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య కార్మికులు నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం,అధికారులు స్పందించక పోవడం దారుణమన్నారు. కార్మికులను గాలికి వదిలేసినట్టుగా పాలకులు, అధికారుల వైఖరి ఉందని అన్నారు. గత ప్రభుత్వంలోనూ, ప్రస్తుత ప్రభుత్వంలోనూ పారిశుధ్య కార్మికులకు కష్టాలు తప్పడం లేదని, చేసిన పనికి జీతాలు ఇవ్వండి మహా ప్రభో.. అని రోడ్డున పడ్డా ఆలకించే నాధుడే రాజధానిలో కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో కెవిపిఎస్ రాజధాని డివిజన్ కార్యదర్శి జే నవీన్ ప్రకాష్,కార్మిక సంఘం నాయకులు శేషయ్య, జోజి, వెంకటరమణ, పార్వతి, మరియమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా వీరిశెట్టి శ్రీనివాసరావు నియామకం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ఎంటిఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు వీరిశెట్టి శ్రీనివాసరావును నియమించారు. తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షుడిగా 11 సంవత్సరాలు, 2024 సార్వత్రిక ఎన్నికలలో ఎన్నడూ లేని విధంగా గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఓటింగ్ కు విశేషంగా కఅషి చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాములో ఎంపీటీసీ ఎన్నికలలో గొడవర్రు, పాలెం ఎంపీటీసీ అభ్యర్థి గెలుపు కోసం బాధ్యత తీసుకొని గెలిచేందుకు కృషి చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో వడ్లపూడి కొత్తపాలెం గ్రామాలలో బాధ్యత తీసుకొని టిడిపి ఓటింగ్ శాతం పెరిగేందుకు విశేషంగా కఅషి చేశారు. నీటి సంఘం అధ్యక్షుడిగాను, పాతూరు, చిర్రావూరు క్లస్టర్ ఇన్‌చార్జిగా పనిచేశారు. ఈ సందర్భంగా వీరిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలోనూ పార్టీ అభివృద్ధి కోసం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా తాను శక్తివంచన లేకుండా కఅషి చేస్తానని ఆయన తెలిపారు. తాడేపల్లి మండలంలో అందరి మన్ననలు పొందిన శ్రీనివాసరావు నియామకం పట్ల కుల మతాల కతీతంగా వివిధ పార్టీల నాయకులు ఫోన్ల ద్వారా వీరిశెట్టికి అభినందనలు తెలియజేశారు. మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా నియమితులైన చిర్రావూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు వీరిశెట్టి శ్రీనివాసరావు మంత్రి నారా లోకేష్‌ను కలిసి, కృతజ్ఞతలు తెలిపారు.

కవి ఆళ్లకు ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు

ప్రజాశక్తి - తెనాలి

పట్టడానికి చెందిన ప్రముఖ కవి, రచయిత డాక్టర్ ఆళ్ల నాగేశ్వరరావు ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ అందించే ఇంటర్నేషనల్ ఐకాన్ 2025 అవార్డును అందుకున్నారు. సాహితీ రంగంలో ఆయన చేసిన కఅషికి గాను ఉత్తరప్రదేశ్ రాష్ట్రము, బారీల్లి నగరానికి చెందిన సంస్థ నుంచి మంగళవారం పురస్కారాన్ని ఆన్లైన్ వేదికగా అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఆర్టీసీ గుంటూరు 2 డిపోలో కండక్టర్ గా పని చేస్తున్న ఆళ్ళను ఈ సందర్భంగా జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. రవికాంత్, డిపో మేనేజర్ ఎస్డి. అబ్దుల్ సలాం, సిఐ జి సాంబశివ, సిబ్బంది, సాహితీ ప్రియులు, కళాకారులు అభినందించారు.

చెత్తను శుభ్రం చేసిన టిడిపి, జనసేన నాయకులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కుంచనపల్లిలో పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛ కార్యక్రమం

యం టి యం సి కుంచనపల్లిలోని పరిసర ప్రాంతాల్లో మంగళవారం స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నాయకులు పారిశుద్ధ్యకార్మికులతో పనులు చేసి చెత్తను తొలగించారు.ఈ కార్యక్రమం లో పాల్గన్న ఎంటీఎంసీ కమిషనర్ అలిమ్ భాష మాట్లాడుతూ తడి చెత్తను,పొడి చెత్తను వేరుగా ఉంచి కార్మికులకు అందించాలని స్థానికులను కోరారు.మన చుట్టూ ఉన్న ప్రాంతాన్ని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శుభ్రత పాటిస్తే దోమలు, ఈగలు బాధ తప్పుతుందనిచ వ్యాధులు దరిచేరవని అన్నారు. అనంతరం గ్రామ నాయకులు,కార్మికులతో కలసి చెత్తను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమీషనర్ శ్రీకాంత్, డి.ఈ రాము, ఏ.ఈ అనూష,గ్రామ టిడిపి అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు,కుంచనపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మేకల రాజా, బిరుదుగడ్డ రమేష్,కొలంటి మహేష్, పసుపులేటి అశోక్, కొవ్వూరి సురేష్, బి.మహేంద్ర, తోటకూర ప్రవీణ్, గడ్డం మురళీకృష్ణ, కొలంటి మాణిక్యరావు, మారుమాక రాజేష్, కొమ్మోజి కఅష్ణ బాబు, తప్పట్ల రాజు, కొలంటి వినోద్, బుల్ల మరియ దాసు, బుల్ల అబ్రహం, కాజా భరత్, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలానంద కేంద్రాల ద్వారా సమగ్ర వికాసం

ప్రజాశక్తి - గుంటూరు

పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న రాధాకృష్ణమూరి

దాదాపు ఏడు దశాబ్దాల క్రితం అప్పటి సమాజ స్థితిగతులపై అనేకమంది పెద్దలు విద్య పరమార్థాన్ని గుర్తించి నగరంలోని ఐదు బాలానంద కేంద్రాల ద్వారా విద్యార్థుల సమగ్ర వికాసానికి బాటలు వేశారని బాలానంద కేంద్రం అధ్యక్షులు డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక పాతగుంటూరు బాలాజీనగర్ బాలానందకేంద్రం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే అవకాశం పాఠశాలల ద్వారా ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందని చెప్పారు. గోవిందరాజు సంధ్యశ్రీ మాట్లాడుతూ బాలానందకేంద్రం ద్వారా విద్యా వికాసానికి తమ తల్లిదండ్రులు ఆంధ్రరత్న మాడపాటి హనుమంతరావు, వరలక్ష్మి దంపతులు రెండు వేల గజాల స్థలాన్ని అందించారని చెప్పారు. కార్యక్రమంలో బాలానంద కేంద్రం విద్యాసంస్థల కార్యదర్శి నడింపల్లి గురుదత్, బాలానంద కేంద్రం పాలకమండలి సభ్యులు కెఎస్ఆర్ కుటుంబరావు, కేతరాజు రామ్‌సుభాష్, కట్టమూరి నాగరాజరావు, బండారుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా స్వర్ణ

ప్రజాశక్తి- తాడేపల్లి

మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా ఉండవల్లికి చెందిన వల్లభాపురం స్వర్ణకుమారిని నియమించారు. స్వర్ణకుమారి నియామకం పట్ల పలువురు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నూతన డిడి చంద్రశేఖర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

ట్రెజరీ శాఖ డిడికి విశ్రాంత ఉద్యోగుల సంఘం శుభాకాంక్షలు

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు జిల్లా ఖజానా శాఖ నూతన ఉప సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన ఎం.చంద్రశేఖరరెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను చంద్రశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సి.హెచ్. వెంకటేశ్వర్లు, రాష్ట్ర ట్రెజరర్ పి.నాగరాజు, బి.సుబ్బారావు, బి.సాయిబాబు, ఎం.ఎస్.నాగేంద్రరావు, నాగేశ్వరరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మురళీకృష్ణ సుబ్బారాయుడు

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక గంగానమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరిగిన ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల సమీక్షా సమావేశాన్ని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ టి మురళీకఅష్ణ సుబ్బరాయణం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థములు తీసుకోవాలని, ప్రతినెల డాక్టర్ గారి పర్యవేక్షణలో వారి సూచనల మేరకు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ వి మౌనిక కుమార్, ఎఎంఒ సిహెచ్ ప్రభాకరరెడ్డి, వంగల పున్నారెడ్డి, ఎస్.శివగణేష్, ఎ.బాలచంద్రమౌళి, జి.రవికుమార్, జి.శ్రీనివాసరావు, టి.శివప్రసాద్, వెంకటేశ్వరమ్మ, ఎం.రత్నాకరరావు, షేక్ బాషీద్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'శిశిరం' నాకు మరింత గుర్తింపునిస్తుంది

చైల్డ్ సూపర్ స్టార్ లిటిల్ భాను

ప్రజాశక్తి - తెనాలి రూరల్

శిశిరం చిత్రం ద్వారా తనకు మరింత గుర్తింపు వస్తుందని బాల నటుడు, తండేల్ ఫేమ్ భాను ప్రకాష్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రిన్సెస్ హెూటల్ లో శిశిరం చిత్ర యూనిట్ విలేఖర్ల సమావేశం నిర్వహించారు. భాను మాట్లాడుతూ కళల కణాచి తెనాలిలో షఉఉటింగ్‌లో పాల్గొనడం సంతోషకరమన్నారు. రత్నాకర్ దర్శకత్వంలో నటించడం ఆనందంగా ఉందన్నారు. రత్నాకర్ మాట్లాడుతూ ఈనెల నుంచి 11 వరకు తెనాలి పరిసర ప్రాంతాల్లో షఉటింగ్ జరుగుతుందన్నారు. తండేల్ చిత్రంలో జాతీయ సమైక్యతను చాటి చెప్పే పాత్రలో భాను అద్భుత నటనను అభినందిస్తూ తహశీల్దార్ కెవి గోపాల కృష్ణ, ఏం. ఇ. వో మేకల లక్ష్మీ నారాయణ, వన్ టౌన్ సి.ఐ మల్లికార్జున రావు, కొరియా గ్రాఫర్ అమ్మ సుధీర్ అభినందించారు. సమావేశంలో ప్రొడక్షన్ డిజైనర్ ఎం. శ్రీకాంత్, పి. ఆర్. ఓ అంబటి శ్యామ్ సాగర్ తదితరులు పాల్గన్నారు.

వెలగపూడిలో సిఎం ఇంటి నిర్మాణానికి నేడు శంకుస్థాపన

వెలగపూడిలో చంద్రబాబు ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న ప్రదేశం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి నిర్మాణానికి బుధవారం భూమిపూజ జరగనుంది. రాజధాని గ్రామం వెలగపూడి దగ్గరలో సచివాలయం వెనుక ఇంటి నిర్మాణానికి స్థలం కొనుగోలు చేశారు. 25వేల చదరపు గజాల ప్లాట్ ఈ - 6 రోడ్డుకు ఆనుకొ ని ఉంది.గెజిటెడ్ అధికారులు,ఎన్ జీవోల నివాసాలు, జడ్జీల బంగ్లాలు, తాత్కాలిక హైకోర్టు,విట్ యూనివర్సిటీ, అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ తదితర కీలకమైన భవనాలు సిఎం ఇంటికి 2 కిలో మీటర్ల లోపు ఉన్నాయి. ఎట్టకేలకు అమరావతి రాజధాని పరిధిలోని తుళ్లూరుకు 7 కిలోమీటర్ల దూరంలోని వెలగపూడికి సమీపంలో ఇంటిని నిర్మించుకుంటున్నారు. దీంతో వెలగపూడి, మందడం, మల్కాపురం తదితర రాజధాని గ్రామాల ప్రజలు,రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకురాలికి డాక్టరేట్

ప్రజాశక్తి - గుంటూరు

ప్రొఫెసర్ సువర్ణను అభినందిస్తున్న వీసీ, డీన్లు

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ బురదగుంట సువర్ణకు సీఎస్ఈ విభాగం లో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. సువర్ణ 'అటెన్షన్-బేస్డ్ డీప్ లెర్నింగ్ అప్రోచెస్ ఫర్ ఎన్‌హ్యాన్స్డ్ ప్రొడక్ట్ రికమెండేషన్ సిస్టమ్స్' అనే అంశంపై ఆమె పరిశోధన చేశారని, ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని సీఎస్ఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివాది బాలకఅష్ణ గైడ్‌గా వ్యవహరించారన్నారు. ఈ సందర్భంగా సువర్ణను వీసీ, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

పతకాలతోమొఖరాల పవిత్ర పావని, మోషేరాజు

జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు మేడికొండూరు క్రీడాకారులు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని కొర్రపాడు గ్రామానికి ఫుట్‌బాల్ క్రీడాకారులు మొఖరాల పవిత్ర పావని, మోషే రాజులు, అండర్ 19 జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని మేడికొండూరు ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మోఖరాల శ్రీనివాస రావు, కార్యదర్శి మానుకొండ బ్రహ్మాజీ మంగళవారం తెలిపారు. నవంబర్ 2024 , 8 వ తేదీ నుంచి 10 వ తేదీ వరకు సత్తెనపల్లి లో జరిగిన అండర్ 19 స్కూల్ గేమ్స్ స్టేట్ లెవెల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్లో పాల్గొని, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ జట్టుకు ఎంపిక అయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల ఏప్రిల్ 2025 , 15 తేదీ నుంచి 21 వ తేదీ వరకు మణిపూర్ రాష్ట్రంలోని ఇంపాల్ లో జరిగే అండర్ 19 జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ట్రాఫిక్ కష్టాలు తీరాలంటే ఆర్‌యుబి నిర్మించాలి

ప్రజాశక్తి- గుంటూరు

గతంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రకటించిన విధంగా శంకర్‌విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జిని హిందూకాలేజి కూడలి నుండి లాడ్జి సెంటర్ వరకూ ఐకానిక్ బ్రిడ్జిగా నిర్మించాలని కోరుతూ ఈనెల 10న నగరంలో భారీ మానవహారం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బెటర్ శంకర్ విలాస్ ఫ్లైఓవర్ సాధన జెఎసి నాయకులు ఎల్.ఎస్.భారవి తెలిపారు. మానవహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శంకర్ విలాస్ సెంటర్ వద్ద మంగళవారం జెఎసి నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారవి మాట్లాడుతూ గతంలో గల్లా జయదేవ్ ఎంపిగా ఉన్నప్పుడు...ఇటీవల ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా హిందూకాలేజి నుండి లాడ్జి సెంటర్ వరకూ బ్రిడ్జి నిర్మిస్తామని చెప్పటంతో ప్రజలు సంతోషించారని, కానీ తాజాగా ఆమోదించిన డిజైన్ అందుకు భిన్నంగా ఉందన్నారు. అరండల్ పేట 8,9 లైన్లు నుండి ఏసీ కళాశాల వరకు కుదించి 930 మీటర్లు మాత్రమే నిర్మిస్తున్నట్లు, ఆర్‌యుబి కూడా సాధ్యం కాదని ఇటీవల కలెక్టర్ ప్రకటించారన్నారు. ప్రస్తుత డిజైన్ ద్వారా ట్రాఫిక్ కష్టాలు తీరకపోగా కొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. కావున సేతుబంధన్ పథకంలో భాగంగా నిర్మిస్తున్న ఈ బ్రిడ్జిక్‌కు నిధులు సరిపోవనే సాకుతో పొడవు కుదించటం సరికాదన్నారు. అవసరం అయితే అదనపు నిధులు సాధించి పాత ప్రతిపాదన ప్రకారమే నిర్మించాలని కోరారు. అలాగే ఆర్‌ఓబికి ముందే ఆర్‌యుబి నిర్మించాలని డిమాండ్ చేశారు. రెండేళ్లపాటు బ్రిడ్జి నిర్మాణం కోసం ట్రాఫిక్ మళ్లిస్తే ప్రత్యామ్నాయ మార్గాల సామర్థ్యం సరిపోదన్నారు. కావున భవిష్యత్ కోసమైనా ముందుగానే ఆర్‌యుబి నిర్మించాలన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఏల్చూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శంకర్‌విలాస్ ఓవర్ బ్రిడ్జి సమస్య కేవలం వ్యాపారస్తులకు సంబంధించిందే కాదని లక్షలాదిమంది ప్రజలకు సంబంధించిన సమస్యని, భవిష్యత్ తరాల ప్రయోజనాలను గుర్తించి, అదనపు నిధులు కేటాయించి, హిందూ కళాశాల వద్ద నుండి లాడ్జి సెంటర్ వరకు నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రేట్‌పేయిర్స్ అసోసియేషన్ నాయకులు వల్లూరి సదాశివరావు, జెవివి నాయకులు జి.వెంకటరావు ఆటో యూనియన్ జేఏసీ నాయకులు మస్తాన్‌వలి, ఎల్‌ఐసి నాయకులు రాజేశ్వరరావు, అరండల్‌పేట బ్రాడీపేట వ్యాపారస్తుల జేఏసీ నాయకులు కమలకాంత్, సాంబశివరావు, మహిళా జేఏసీ కళ్యాణి, వివిధ పౌర సంఘాల, స్వచ్ఛంద సంస్థల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న పౌర సంస్థలప్రతినిధులు

10న భారీ మానవహారం

అంగన్‌వాడీ టీచర్ కుటుంబానికి రక్షణ కల్పించాలి

బాధితురాలికి ఐద్వా, కెవిపిఎస్ పరామర్శ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి గ్రామంలో అధికార తెలుగుదేశం పార్టీ నాయకుడి వేధింపులకు గురి అయిన టి.స్వర్ణలత కుటుంబానికి రక్షణ కల్పించాలని ఐద్వా, కెవిపిఎస్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శులు గుంటుపల్లి రజిని, జి రవిబాబులు పోలీసు అధికారులను కోరారు. లైంగిక వేధింపులకు గురి అయిన అంగన్‌వాడీ వర్కర్ స్వర్ణలతను మంగళవారం పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గుంటుపల్లి రజిని, జి రవిబాబులు మాట్లాడుతూ దళిత మహిళ అంగన్వాడీ వర్కర్‌ను లైంగికంగా వేధింపులు గురిచేసిన బడ్డు వెంకటేశ్వరరావు తమ్ముడు కొడుకుకి అంగన్‌వాడీ సెంటర్ ద్వారా రావలసినటువంటి సరుకులను ఆన్లైన్ రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా అక్రమంగా ఇవ్వాలని బెదిరిస్తూ లైంగిక వేధింపులకు పాల్పడ్డారని తెలిపారు. అంగన్వాడి వర్కరు తనకు జరిగిన అన్యాయం గురించి గ్రామ పెద్దలకు స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ కు విన్నవించడం జరిగిందని తెలిపారు. మార్చి 26వ తేదీ నాడు అంగన్‌వాడీ సెంటర్ దగ్గరకు వచ్చి బూతులు తిట్టి బెదిరించగా జరిగిన ఘటనపై 27వ తేదీన పోలీసువారికి ఫిర్యాదు చేయగా పోలీసులు పట్టించుకోక పొగ ముద్దాయి వెంకటేశ్వరరావు గ్రామంలో యదేచ్ఛగా తిరుగుతూ నన్ను ఎవరు ఏమీ చేయలేరని మా ప్రభుత్వం మేము ఏమైనా చేస్తాం నీకు దిక్కున చోట చెప్పుకోమని విర్రవీగుతున్న నేపథ్యంలో 16 సంవత్సరాల పాటు గ్రామంలో ప్రజలకు అంగన్‌వాడీ సేవలను అందించిన తనకు జరిగిన అన్యాయం గురించి సెల్ఫీ వీడియో ద్వారా సోషల్ మీడియాలో స్వర్ణలత పెట్టడం జరిగిందని చెప్పారు. కానీ పోలీసు మాత్రం మూడో తేదీన ఫిర్యాదు ఇవ్వగా నాలుగో తేదీ నాడు ముద్దాయిని రిమాండ్ పెట్టినట్లు ప్రకటించారని తెలిపారు. ఒక దళిత మహిళ తనకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదు చేయగా వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు తాత్సారం చేయటం అన్యాయమని అన్నారు. రిమాండ్ కు వెళ్లిన ముద్దాయి బయటికి వస్తే ప్రమాదం ఏర్పడుతుందో అనే భయంతో అంగన్వాడీ వర్కర్ ఉందని అంగన్వాడీ వర్కర్ స్వర్ణలత కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.. ప్రభుత్వాలు మారిన ప్రతి సందర్భంలో అధికారంలోకి వచ్చిన వారు చిరుద్యోగులు పట్ల ఇటువంటి అక్రమమైన పద్ధతులు వ్యవహరిస్తున్నారని ఇది దుర్మార్గమని అన్నారు.

స్వర్ణలతను పరామర్శిస్తున్న ఐద్వా, కెవిపిఎస్ నాయకులు

మలినేనిలో పాలీసెట్‌కు ఉచితంగా శిక్షణ

ప్రజాశక్తి - గుంటూరు

మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ పాలిటెక్నిక్ కాలేజీలో నిర్వహిస్తున్న పాలీసెట్ ఉచిత శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ రమేష్‌బాబు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు నమోదు చేసుకోవాలని, ఉచిత శిక్షణతోపాటు, ఉచిత బస్ సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు. నైఉణ్యం కలిగిన అధ్యాపకుల ద్వారా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న రేగుల నరేంద్రబాబు తదితరులు

చలపతి కాలేజీలో ప్రాజెక్ట్స్ ఎక్స్‌పో

ప్రజాశక్తి - గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజి, టెక్నో ఫ్యూచర్ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యంలో 'స్టూడెంట్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో యూజింగ్ జనరేటివ్ ఎఐ'ని మంగవారం ప్రారంభించారు. హెచ్‌టిసి ప్రతినిధి రేగుల నరేంద్రబాబు పాల్గన్నారు. విద్యార్థులు బృందాలుగా ఏర్పడి రూపొందించిన ఇన్నోవేటివ్ ప్రాజెక్టులను, ఐడియాలను విని తద్వారా ఎఐ టెక్నాలజీని ఎలా అన్వయించుకోవచ్చో నరేంద్రబాబు సూచించారు. ఈ రంగంలో ఉన్న అవకాశాలు, సవాళ్లు, భవిష్యత్ దిశపై సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇటువంటి టెక్నాలజీలు విద్యార్థులు సమగ్ర అభివృద్ధిలో భాగంగా మారాయన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ-బైక్ డిజైన్ పోటీల్లో ఆర్‌విఆర్‌జెసి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుంటూరు

తమ కళాశాల విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రిక్ బైక్ జాతీయ స్థాయిలో అవార్డుపొంది, నగదు బహుమతి సాధించినట్లు ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. గ్రేటర్ నోయిడాలోని గల్గోటియాస్ యూనివర్సిటీలో ఐఎస్ఐఈ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఎస్ఐఈపి -ఈబైక్ డిజైన్ ఛాలెంజ్ (సీజన్ 5.0) జాతీయ స్థాయి పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు రూపొందించిన ఈబైక్ ద్వితీయ స్థానంలో నిలిచి రన్నరప్ అవార్డు రూ.30వేలు నగదు, ఫ్యూచర్ అవార్డు రూ.5వేలు గెలుచుకుందని చెప్పారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను మంగళవారం కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ అభినందించారు. కార్యక్రమంలో ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల సెక్రెటరీ

కేసుల పరిష్కారంలో న్యాయవాదుల సహకారం అభినందనీయం : పార్థసారధి

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

కేసుల పరిష్కారంలో న్యాయవాదుల సహకారం అభినందనీయమని గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్థసారథి అన్నారు. రాష్ట్ర హైకోర్టులో రిజిస్ట్రార్ జనరల్‌గా బదిలీపై వెళుతున్న వైవిఎస్‌బిజి పార్థసారధికి పోక్సో కోర్టు న్యాయమూర్తి వద ఎ.అనితకు గుంటూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంగళశెట్టి శివసూర్యనారాయణ (బబ్లూ) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్థసారధి మాట్లాడుతూ జిల్లాలో సుదీర్ఘ కాలం పనిచేశానని అన్నారు. గుంటూరు బార్ అసోసియేషన్‌కు ఘనమైన చరిత్ర ఉందన్నారు. అనిత మాట్లాడుతూ ఇటువంటి జిల్లాలో పనిచేయటం తన అదృష్టం అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు సిద్దా సత్యనారాయణ, చిగురుపాటి రవీంద్రబాబు, జూపూడి రంగరాజు, కొల్లి శంకరరావు, మహతి, గుండు శ్రీను, ప్రసాద్, సి.వెంకటరామయ్య, అంకినీడు ప్రసాదు, దాసరి ఉమామహేశ్వరరావు, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిరాజుద్దీన్, వట్టిజన్నుల బ్రహ్మారెడ్డి, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.